
Volume IV - Issue XI
November 2021

UESI
తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## మన నిరీక్షణకు ఆధారం?

# నిరాశ చెందకు



ప్రపంచ చరిత్రలో ఎన్నో విమర్శలకు గురైన నాజీ నియంత హిట్లర్ వంటి వ్యక్తి మరొకడులేడు. ఈయన 1889 ఏప్రియల్ 20న ఆస్ట్రియాలో జన్మించాడు. మొదటి ప్రపంచయుద్ధంలో ఒక సామాన్య సైనికుడు జన్మత: ఆస్ట్రియన్ అయిన హిట్లర్ జర్మన్ తరపున పోరాడాడు. ఆ యుద్ధంలో జర్మనీ ఓటమిని జీర్ణించుకోలేని ఇతడు తన ఎత్తులు జిత్తులతో జర్మనీ చాన్సలర్ తర్వాత అధ్యక్షుడు, సర్వసైన్యాధిపతై ప్రపంచాన్ని వణికించాడు. ఐరోపాలో ఒక పక్క ఇంగ్లండ్ మరో పక్క రష్యా తప్ప మొత్తాన్ని జయించడమే కాక మిలియన్ల యూదులను తనకున్న ద్వేషంతో ఊచకోతకోశాడు. కమ్యూనిస్టు వ్యతిరేకి అయిన ఇతడు ఐరోపా దేశాలపై యుద్ధం చేస్తూనే తూర్పున రష్యాపై దాడి చేసి తప్పటడుగు వేశాడు. ఇంగ్లాండ్, అమెరికా, రష్యాలతో ఒకేసారి యుద్ధం చేసి ఓటమి తప్పని దశలో ఆత్మహత్య చేసుకున్నాడు.

మనకు అన్ని అనుకూలించినప్పుడు జీవితంలో ఎదురులేదనుకుంటాం. కాని పరిస్థితులు విషమించినప్పుడు జీవితాన్ని అర్థాంతరంగా ముగించాలని ఆలోచిస్తాం. సరిగా అదే హిట్లర్ జీవితంలో జరిగింది. కాబట్టి మానవులు ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు భవిష్యత్తుపై నిరీక్షణ కోల్పోయి మానసికంగా, ఆధ్యాత్మికంగా క్షీణించి చనిపోతున్నారు. ఎంత విచారం!

కీర్తనాకారుడు దావీదు, తన ప్రాణం నిరాశతో కృంగి, హృదయం భారభరితంగా ఉన్నప్పుడు సైతం ఈ మాటలు చెబుతున్నాడు, "నా ప్రాణమా, నీవు ఏల కృంగియున్నావు? నాలో నీవేల తొందరపడుచున్నావు? దేవునియందు నిరీక్షణ యుంచుము ఆయనే నా నిరీక్షణకర్త అనియు, నా దేవుడనియు చెప్పుకొనుచు ఇంకను నేను ఆయనను స్తుతించెదను" (కీర్తన 42:5).

దావీదు జీవితంలో నిరాశ, దుఃఖం కలుగజేసినవి ఎన్నో చోటుచేసుకున్నట్లు మనం చూస్తాం. ఒకడు పర్వతాల మీద కౌజుపిట్టను తరిమినట్లు తనను వెంటాడిన సౌలు వలన కలిగిన కఠినశ్రమలు, తన మిత్రుడైన అహీతోపేలు నమ్మకద్రోహం, అబ్షాలోము పన్నిన పన్నాగం, తన స్వీయపాపాల జ్ఞాపకం, ఇవన్నీ ఎంతో ధైర్యవంతుల్ని సైతం కృంగదీయగలిగిన శ్రమలు. దావీదు కూడా మనవంటి స్వభావంగలవాడే. అతడు ఎల్లప్పుడూ ఆనందశిఖరాలపై నివసించలేదు. అనేకసార్లు విషాదంలోను, దు:ఖంలోను ఉన్న అనుభవాలు కూడా అతనికి ఉన్నాయి. అయినా దావీదు నిరాశకు తావు ఇవ్వలేదు; తన బాధలకు లొంగిపోలేదు. "నా ప్రాణమా, నీవు ఏల కృంగివున్నావు?"అని అతడు ప్రశ్నించుకున్నాడు. తన కృంగుదలకు గల కారణం ఏమిటో తెల్సుకోవాలనుకున్నాడు. నిరాశ నిస్పృహలలో నుండి కోలుకోవటానికి ఇదే మొదటిమెట్టు. విచారపడటం, చిరాకుపడటం, సణగటం వలన పరిష్కారమేమీ లభించదు. వ్యసనపడుతూ, చేతులు నులుముకోవటం వలన ఆత్మీయంగానైనా, మరే విధంగానైనా, ఎటువంటి ఉపశమనమూ కలగదు.

దావీదు కృంగుదలకు లొంగకపోవటం, తన ప్రాణాన్ని ప్రశ్నించుకోవటం, తన అవిశ్వాసాన్ని గద్దించుకోవటమే కాక తనకు తాను ఉపదేశించుకున్నట్లు కూడా చూడగలం. "దేవునియందు నిరీక్షణయుంచుము" అని అంటున్నాడు. నిరాశకు లోనైయున్నవారు చెయ్యాల్సింది ఇదే. మరేదీ నిజమైన ఊరటను అందించజాలదు. ప్రస్తుత పరిస్థితి అంధకారమయంగా కనిపించవచ్చు, కానీ దేవుని వాగ్దానాలు వెలుగునిచ్చేవి. నీకు సహాయపడటంలో సృష్టి విఫలం కావచ్చేమో కాని సృష్టికర్త ఎన్నడూ విఫలం కానేరడు.

అంతేకాని, దేవునికి నేనంటే శ్రద్ధ ఉందా? ఈ సువిశాల విశ్వానికి సృష్టికర్తయైన దేవుడు నా గురించి పట్టించుకుంటాడా? అని విచారపడటం, చిరాకుపడటం, సణగటం వలన మరింత కృంగిపోతాం. ఇప్పుడు ఎంతో అయిష్టంగా కనిపించే శ్రమల్ని బట్టి కృంగిపోక ఆయన శక్తి యందు నిరీక్షణ కలిగియుందాం. లోకమంతా నిస్సహాయతలో ఉన్నప్పుడు సైతం క్రైస్తవుడు నిరాశ చెందక్కరలేదు. మన దేవుడు ఆపత్కాలములో నమ్ముకొనదగిన సహాయకుడు (కీర్తన 46:1). కాబట్టి ఆయన విశ్వాస్యతయందు నిరీక్షణయుంచుదాం. ఆయన ఎన్నడూ విడువడు ఎడబాయడు.

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume IV - Issue XI, November 2021
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

దేవుడు వాగ్దానం చేశాడు కాబట్టి... 4
నిరాశ నుండి నిరీక్షణలోకి 6
Rescuing the Shipwrecked 8
చేయాల్సిన పని ఇంకా చాలా ఉంది 11
జెకర్యా 13
అచ్చంపేట 19
పరిచర్యను సొంతం చేసుకొందామా? 20
Dealing with Depression 22
మారియా జేన్ టేలర్ 25
ఓపికతో వరుగెత్తు 28

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad
Managing Editor:
Mr.K.John Bhushanam, Hyderabad
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad
**Members:**
Mrs. Ruth Vinay, Rangareddy
Mr. Simon, Hyderabad
Mrs. Raj Kumari, Hyderabad

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765
**Note:** This account is only for VV & Literature purchases

Theme for

**Dec'21: I am Blessed (Due to birth of Christ)**

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## కరోనా కంఠం & కలం నుండి

### దానియేలులా...

నీతిగా
నిజాయితీగా
నియమాలతో
నిబద్ధతతో
నిగ్రహంతో
నిశ్చింతగా
నిరాడంబరంగా
నిశ్చయతతో
నిక్కచ్చిగా
నిరుత్సాహపడక
నిబంధనలతో
నిరీక్షణతో
నిలకడగా
నిజ విశ్వాసిగా
నిందారహితుడిగా
నిష్కల్మషుడిగా
నిత్యం ప్రార్థించేవారిగా

జీవిద్దామా?

– ఎ.జె.ఆనంద్‌రాజ్, నిజామాబాద్

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)
విద్యార్థులకు – రూ. 200/-
గ్రాడ్యుయేట్లకు – రూ. 300/-
హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ – 10 సం॥రాలు)
విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు – రూ. 2000/-
సాఫ్ట్ కాపీ (లైఫ్ – 10 సం॥రాలు)
ఓవర్సీస్‌కు మాత్రమే – రూ. 2000/-

కవర్ స్టోరి

# దేవుడు వాగ్దానం చేశాడు కాబట్టి...

- పి.ఆనంద్

క్రైస్తవ విశ్వాసి జీవితం దేవుని వాక్యం పైన, ఆయన వాగ్దానాలపైన, దేవుని యొక్క లక్షణాలు, ఆయన సామర్థ్యం మీద విశ్వాసం, నిరీక్షణతో కొనసాగేది. దేవుని



వాక్యంలో అనేకమంది వ్యక్తులు, వారి వ్యక్తిగత ఆత్మీయ జీవితంలో విశ్వాసాన్ని అభ్యాసం చేస్తూ దేవుని వాగ్దానాల నెరవేర్పుకై నిరీక్షించి జీవించిన జీవితాలు మనకెంతో మాదిరిగా, ప్రోత్సాహన్ని ఇచ్చేవిగాను ఉన్నాయి. విశ్వాసమనేది ప్రస్తుత కాలంలో మన వ్యక్తిగత, ఆత్మీయ జీవితంలో భాగం కావలసనియుండగా, నిరీక్షణ అనేది ప్రస్తుత కాలానికి కాదు గాని మన భవిష్యత్తుకును నిత్యత్వంలో మన నివాసానికి సంబంధించినదిగాను ఉంటుంది. కనుక మన జీవితంలో విశ్వాసం, నిరీక్షణ రెండు ఒకదానిపై మరొకటి ఆధారపడుంటాయి. ఎందుకంటే, విశ్వసించకుండా నిరీక్షించలేం.

విశ్వాసమునుబట్టి శారాయు వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడని యెంచు కొనెను గనుక తాను వయస్సు గతించినదైనను గర్భము ధరించుటకు శక్తిపొందెను (హెబ్రీ 11:11). అబ్రాహాము పిలువబడినప్పుడు విశ్వాసమును బట్టి ఆ పిలుపునకు లోబడి, తాను స్వాస్థ్యముగా పొందనైయున్న దేశమునకు బయలు వెళ్ళెను, మరియు ఎక్కడికి వెళ్ళవలెనో ఎరుగక బయలు వెళ్ళెను (హెబ్రీ 11:8). అయితే సమయం గడుస్తుండగా నిరాశ, నిరుత్సాహానికి గురైన అబ్రాహాము, "ప్రభువైన యెహోవా నాకేమి ఇచ్చిన నేమి నేను సంతానము లేని వాడనైపోవుచున్నాను, దమస్కు ఎలియాజరే నాయింటి ఆస్తి కర్తయగును కదా" అంటున్నాడు (ఆది 15:2).

దేవుడు అబ్రాహామును పిలిచినప్పుడు, కేవలం సంతానంతో దీవిస్తానని మాత్రమే వాగ్దానం చేయలేదు. "నిన్ను గొప్ప జనముగా చేసి ఆశీర్వదించెదను" (ఆది 12:2). "నీవు ఆశీర్వాదముగా నుందువు. భూమి యొక్క సమస్త వంశములు నీ యందు ఆశీర్వదింపబడును" (ఆది 12:2). ఇంత గొప్ప వాగ్దానాన్నిచ్చి ప్రత్యేక ఉద్దేశంతో పిలిచాడు. కాని అబ్రాహాము జీవితంలో సమయం గడుస్తుండగా నిరాశ, నిరుత్సాహం చోటుచేసుకున్నాయి. సమస్తాన్ని ఎరిగిన దేవుడు అబ్రాహామును మరల దర్శించాడు. "ఆకాశము వైపు తేరి చూచి నక్షత్రములను లెక్కించుట నీ చేతనైతే లెక్కించుమని చెప్పి నీ సంతానము అలాగవునని చెప్పెను."అతడు యెహోవాను నమ్మెను. అది అతనికి నీతిగా ఎంచబడెను." (ఆది 15:6, గల 3:6).

మన వ్యక్తిగత, ఆత్మీయ జీవితాల్లో విశ్వాసాన్ని, నిరీక్షణను కలిగి జీవించడం మనకు ఆశీర్వాదాన్ని, ఇతరులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుంది. దేవుని వాక్యంలో విశ్వాసముంచి జీవితంలో నిరీక్షించే అనుభవం కలిగిన కొంతమంది వ్యక్తుల్ని మనం చూదాం (హెబ్రీ 11వ అధ్యాయం).

నిరీక్షణ:

1. అబ్రాహాము పిలువబడినప్పుడు విశ్వాసమును బట్టి ఆ పిలుపుకు లోబడి స్వాస్థ్యము పొందవెళ్ళెను (8వ).
2. విశ్వాసమును బట్టి నోవహు అదివరకు చూడని సంగతులను గూర్చి దేవుని చేత హెచ్చరింపబడి... ఓడను సిద్ధము చేసెను (7వ).
3. మోషే పెద్దవాడైనప్పుడు విశ్వాసమును బట్టి

ఐగుప్తు ధనము కంటె... ప్రతిఫలంగా కలుగబోవు బహుమానమందు దృష్టి యుంచెను (26వ).

వీరందరు వాగ్దాన ఫలములు అనుభవింపక పోయినను దూరమునుండి చూచి వందనము చేసి భూమి మీద పరదేశులము, యాత్రకులమునై యున్నామనే విశ్వాసముతో, నిరీక్షణ కలిగి జీవించారు (13వ) అయితే వారు మరి శ్రేష్టమైన దేశము, అనగా పరలోక సంబంధమైన దేశమును కోరుచున్నారు. ఏలయనగా ఆయన వారి కొరకు ఏ పట్టణము సిద్ధపరచియున్నాడో, పునాదులు గల ఆ పట్టణము కొరకు అబ్రాహాము ఎదురుచూచుచుండెను (10వ).

కనుక మన విశ్వాస జీవితంలో పరసంబంధమైన వాటిపైన దృష్టి ఉంచడం మనం అలవరచుకోవాలి, అభ్యాసం చేయాలి. అయితే వాగ్దానం చేసినవాడు నమ్మదగినవాడని శారాయు, విశ్వాసులకు తండ్రిగా పిలువబడిన అబ్రాహాము తమ విశ్వాస జీవితంలో కొన్ని వైఫల్యాలు చెందారు. ఉదా: హాగరు విషయంలోను, ఎలియాజరును ప్రస్తావించిన సందర్భంలోను నిరాశ, అల్ప విశ్వాసానికి లోనయినట్లు గమనిస్తాం. మనలో ఉన్న బలహీనతలను బట్టి దేవుడు తాను వాగ్దానం చేసిన విషయంలో వెనుకకు పోలేదు. మనుష్యులంగా మనం తప్పిపోవచ్చు గాని దేవుడు ఎప్పుడూ తప్పిపోడు. తాను ఏది చేస్తానన్నాడో దాన్ని, వారి పట్ల తప్పక నేరవేర్చాడు.

కనుక మన బలహీనతలను, వైఫల్యాలను బట్టి ఆయన తన వాగ్దానంతో వెనుదీయక తన ఉచితమైన కృపను బట్టి, తన విశేషమైన కనికరం చొప్పున ఆయన మన జీవితంలో కార్యం చేస్తాడు. అయితే మన విశ్వాస జీవితంలో బలహీనతలకు, వైఫల్యాలకు చోటు లేకుండా క్రమముననుసరించి జీవించగలిగినప్పుడు మనకు ఆశీర్వాదం, ఇతరులకు మనం ప్రోత్సాహకరంగా ఉండగలం, కనుక మనలను విశ్వాసంలోను, శుభప్రదమైన నిరీక్షణతోను ఆయన నడిపించును గాక! ఆమెన్. •

**పి. ఆనంద్**

✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦

## MAHABUBNAGAR DISTRICT EVANGELISTIC CAMPS FOR BOYS AND GIRLS

**Report**











### Boys

Total Students : 79
First Timers : 73
Senior Students : 6
Accepted : 62

### Girls

Total Students : 101
First timers : 87
Senior Students : 14
Accepted : 43


### Praising points

1. Praise God for the physical camps and God's immense grace over the students in coming to the knowledge of Christ.
2. Praise God for the great support and unity brought by the students and graduates.

### Prayer points

1. Pray for the students that they may stand firm in God and not be distracted.
2. Pray that the same students may come to DTC and be nurtured as His disciples.

**K. Venkatswamy, DC, Mahabubnagar**



ప్రత్యేకం

# నిరాశ నుండి నిరీక్షణలోకి

– రక్షణ్ శీలం

ఏదైనా మంచి జరగబోతోందన్న నమ్మకంతో నిరీక్షించడం ఆశ. ఇది మన విశ్వాసానికి మరియు మనం విశ్వసించే వాటికి దగ్గరి సంబంధం కలిగి ఉంటుంది. మనం ఆశించే ధైర్యం చేసినప్పుడు, అది మన జీవితాన్ని ఆనందం మరియు శాంతితో నింపుతుంది.

సంవత్సరాల నిరీక్షణ ఫలమును సంపూర్ణంగా అనుభవించకముందే ఇచ్చిన వాడే తిరిగి ఇచ్చేయమని అజ్ఞాపించినప్పుడు గుండెను పిండేసినట్లయింది. బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాలేదు. అజ్ఞాపించినవాడు నమ్మదగినవాడు అని మాత్రమే తెలుసు! ప్రేమ బంధం కోసం, స్నేహ బంధం కోసం పేగు బంధాన్ని బలి చేయడానికి ఎక్కడా వెనకాడలేదు. వాగ్దానం చేసిన వాడు మాట తప్పని వాడని, హృదయం నిండా భరోసా ఉన్నది. సృష్టికర్త ఆజ్ఞకు లోబడడం, విధేయత చూపడం న్యాయమనిపించింది. ఆయన మాటే ఆశగా నిలిచింది, నిరీక్షణ ఫలించింది.

రెండు సం॥రాల ప్రార్థనా ఫలమును రెండు నెలలు మాత్రమే అనుభవించాలని దేవుడు అజ్ఞాపించినప్పుడు, దేవుని సార్వభౌమాధికారాన్ని ఎక్కడ ప్రశ్నించాల్సివస్తుందో లేదా దేవుని మీద నిరాశ ఎక్కడ వస్తుందో అని భయమేసింది.

2007 మార్చి 13న అతిధిగా మా గృహమున స్టేసీ హదస్సా ప్రవేశించింది. కానీ వేలల్లో ఒకరికి ఉండే (Total anomalous pulmonary venous return) అనే లోపం హదస్సాకి అనుమతించబడి రెండు నెలలలోనే పరమును చేరాలని ఆజ్ఞ అయిందని తెలిసినప్పుడు మొదటి సంతానానికి ఎందుకిలా అయిందనే వేదన హృదయాన్ని క్రుంగదీసింది. దేవుని ప్రణాళికను సందేహించే ప్రశ్నలు మనసున సంధించినా దేవుని వాక్యం (రోమా 8:28) ఆదరించింది, నమ్మిక తప్పిపోకుండున్నట్లు ఊతమిచ్చింది

మనం విచ్ఛిన్నమైన ప్రపంచంలో జీవిస్తున్నాం. చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్నారు, స్టాక్ మార్కెట్ పడిపోతుంది, ప్రకృతి వైపరీత్యాలు ప్రబలుతున్నాయి, సమాధానాలు కనిపించని క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ ఉన్నాం. నిరాశావహ పరిస్థితులను మనం మాత్రమే ఎదుర్కొనటం లేదు, బైబిల్ హీరోస్ కూడా ఎదుర్కొన్నారు. అయినప్పటికీ దేవుని మీద, వాక్య సత్యాల మీద ఆశ కలిగియుండటం వలన నిరాశ నుండి నిరీక్షణ గలవారుగా మారారు. ఇక్కడ నిజమైన నిరీక్షణ ఉంది. ఒక వ్యక్తి దేవుని వాక్యాన్ని చదివినప్పుడు, అతనికి దేవునిలో సురక్షితమైన, నిర్దిష్టమైన భవిష్యత్తు ఉందని ఖచ్చితంగా తెలుసుకోగలుగుతాడు. ఈ భూమిపై దేవునిలో నిరీక్షణ కంటే గొప్పది మరేదీ లేదు.

"ఉదయాన్నే ఉదయించే సూర్యుని కంటే దేవునిలో మనకున్న నిరీక్షణ ఖచ్చితమైనది."

ప్రజలు ఇబ్బందులతో ఉంటారు, కష్టాలతో నలిగిపోతారు, దు:ఖంతో ఆత్మహత్య చేసుకుంటారు. దీని వలన "జీవితం ఒక బాధాకరమైన ముగింపుతో అంతులేని నొప్పిగా ఉ ంటుంది" అని తత్వవేత్త స్కోపెన్‌హౌర్ కేకలు వేసింది. విషాదం నుండి ఎవరూ మినహాయింపు కాదని తెలుస్తోంది. ప్రజలు నిరాశాజనకంగా ఉండటం ఆశ్చర్యకరం.

**నిరీక్షణ లేకపోవడానికి కారణాలు**

1. ఒంటరితనం
2. విడువబడుట
3. ప్రోత్సాహం లేకపోవడం
4. నిర్ణయాలు చేసే శక్తి లేకపోవడం
5. అణిచివేయబడడం
6. న్యూనతా భావం
7. మానసికంగా, భౌతికంగా బందీ అవడం

**నిరాశను ఆశగా మార్చుకొనుటకు మార్గములు**

- ఆత్మీయ పోరాటంలో అడుగడుగున శత్రువు పన్నాగాలను ఎదుర్కొని ధైర్యంతో నిలిచి పోరాడులాగున దేవుడు ప్రతి మార్గంలో ప్రతి అడుగులో నిత్యం మనతో ఉన్నాడని సత్యం మరువకుందము గాక (యెహో 1:9).
- అనుభవించకుండా ఆదరించలేం, నిరాశ స్థితులలో దేవుని ఆదరణ పొందిన మనం ఇతరులను ఆదరించుట సులభమవుతుందని తెలుసుకుందాం (2 కొరింథీ 1:3-4).
- ఈ లోకంలో విషాదాలు, కష్టాలు, నిరాశలు శ్రమలు, శోధనలు ఎంత బలమైనవి అయినప్పటికీ దేవుని ప్రేమ కంటే బలమైనవి కాదని ఆ ప్రేమ నుండి మనలను విడదీయలేవనే సత్యాన్ని నమ్ముదాం (రోమా 8:35).
- మన గురించి చింతించి మన భారములను పంచుకునే దేవుడు మనతో ఉండి మన ద్వారా సాతానును మన కాళ్ళ కింద చితకతొక్కించగల యేసు వైపు ఆశగా చూస్తూ ఓపికతో పరిగెత్తుదాం (హెబ్రీ 12:2).
- ఎలాంటి క్లిష్ట పరిస్థితినైనా ఎదుర్కొని దానిని అధిగమించగల దేవుని శాంతి సమాధానం మన హృదయములలో ఏలుచుండగా కలవరమును భయమును విడిచి నిరాశను ఆశగా మార్చగల దేవునికి లోబడదాం (యోహాను 14:27).
- మనం నిరీక్షణ గలవారం గనుక శ్రమల యందు ఆనందించుదని, శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందును అతిశయపడుదాం (రోమా 5:3-4).
- శ్రమల యందు ఆనందించడమంటే నిరాశా పరిస్థితులలో సంతోషించుట కాదు కానీ దేవుడు విమోచన కార్యాన్ని జరిగిస్తున్నాడని నమ్మడం. యేసు రూపంలోకి మనల్ని మార్చడానికి శ్రమలను ఉపయోగిస్తున్నాడు. ఇది దేవుని అత్యుత్తమ కోరిక.

మన నిస్సహాయ పరిస్థితులను ఆశాజనకమైన పరిస్థితులుగా మార్చడంలో దేవుని సన్నిధి, సహాయం, శక్తిపై ఆధారపడదాం.

కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను సమాధానముతోను మిమ్మును నింపునుగాక (రోమా 15:13). ●

**రక్షణ్ శీలం,** గ్రాడ్యుయేట్, కొత్తగూడెం

## అక్టోబర్ '21 పజిల్ - కొలొస్సయులకు (1-4 అధ్యాయాలు)

**జవాబులు**

**అడ్డం**

1. అదృశ్యదేవునిస్వరూపియై
5. న్యాయమైనది
7. సహించుచు
8. మార్కు
9. నమ్మకమైన
11. ఒనేసిము
13. పక్షపాతము
15. సమాధానము
17. కామాతురతను
18. సిలువచేత
19. విధేయులై

**నిలువు**

1. అరిస్తార్కు
2. దేమా
3. కృపాసహితముగా
4. ప్రేమించాలి
6. నవీనస్వభావము
10. అంధకారసంబంధమైన
12. పాపక్షమాపణ
14. సిథియనుడు
16. విమోచనము

విజేత: వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి



EVANGELISM

# Rescuing the Shipwrecked

**- Sundeep**

I remember an illustration that was told by our church member during my early days of Christian life around two decades ago. There was a team which was authorized to go into a big lake to rescue voyagers who get caught in the wild storms. Since it's a cold country the work of the rescue team seemed very tedious if there was any call to attend the work of going into the waters. One day the team received news that a few people were held up in the cold currents. On war foot passion the leader of the rescue team mobilized the crew and saved almost all the passengers by swimming into the lake. The team leader seemed losing his strength, became unconscious because of the chilled waters. However, when he saw a person getting drowned, he gathered all the potential and finally brought the person safe to the shore and went into deep unconsciousness. After much treatment, he hardly came to his senses and uttered a few words.

We shall know what he has uttered during our reading of this write-up.

## The ship is wrecked

Whoever believes in the Son has eternal life, but whoever rejects the Son will not see life, for God's wrath remains on them. (John 3:36). In the Great Awakening, Jonathan Edwards famously preached a sermon entitled "Sinners in the Hands of an Angry God." Edwards illustrates the perilous position of the lost. On the whole, Bible speaks about the wrath of God,(Rom1:18) which means the ship is already wrecked. Imagine people who did not accept the righteousness of God are merely carrying the wrath of God on their heads. Alas, how terrible it is!

## Rescuing the wrecked

The team leader of the rescue team pronounced these words when he came

back to his senses. "I have saved everyone, is there anyone still left out?" Perhaps, the Lord also might say the same that "I have paid the penalty for everyone, is there anyone yet to receive the salvation?" This is very much true regarding evangelism which is rescuing people who are lost. In saving people two prominent and profound elements come into picture - Understanding that the people are lost forever and the gospel activity brings them to God, however. The following are the two important qualities expected of those who want to be rescuers of the lost.

1. Courage
2. Concern

**Courage**

Fear has been the most common, predominant aspect preventing people from sharing the good news or doing evangelism. During the call of Jeremiah, it's evident that God asks him not to fear (Jer1:8). Even when Ezekiel was called (2nd chapter) it's reported thrice that God wanted him not to fear. Apostle Paul was also weak, feeble yet he didn't give up. He urged the churches to pray for Him and we find that aspect of overcoming fear even with the disciples of Lord Jesus during the inception of the early church (Acts 4:13,29; 1 Thess 2:2).

Courage is what we need to inculcate when situations are not appealing. Health crisis, financial crunch, busy work structures, persecution, facing suppression, etc., often make us lose heart and we are filled with dismay. We need courage to speak the good news, to tell that the ship is wrecked, to pronounce that the Lord has already paid the penalty.

When the early church was gripped with fear, they prayed only for one thing and that is to preach the word with great boldness (Acts 4:29-31). For this, they were required to be filled by the Holy Spirit. Don't take this as some supernatural experience. Filling of the Spirit is commonly understood as giving room to God fully upon our lives by showing implicit obedience. It's a lifelong process. The more we get emptied, the more HE gets occupied in our lives. Remember turning water to wine and feeding the five thousand with five loaves of bread and two small fish are simple obedient steps of faith. God does supernatural things through simple people and processes. Keeping that aside, do the disciples receive full protection from there on? No, persecution is there but expansion of the gospel is the end product. When Stephen was persecuted, other saints stood firm and preached the word boldly only to die.

Paul seeks prayer help from the church to fearlessly speak the message of the cross (Eph 6:18-20). Often we take fearlessness to carelessness. That's a grave mistake! With much modesty, dignity, humility we need to display fearlessness. Remember the sermons of Paul and Stephen. They spoke boldly but they did not present themselves badly. Prayer for courage and action to Preach is the essence . Pray and Preach!

Dear friends, can we pray for the people who are on this job of evangelism, for the people who are at the forefront of the gospel work that they may preach the good news with boldness? Let's pray for ourselves also that the Lord may fill us with His spirit to be courageous to speak about the gospel of Jesus Christ.



**Concern**

I was reading through the notes of a staff worker on Evangelism and here is a story. Everybody, Somebody, and Anybody heard a challenging talk on Personal Evangelism. His or her common friend 'X' came into his or her mind and '*everybody*' decided to do personal evangelism to 'X.' After the talk '*somebody*' thought '*anybody*' can do it. Finally, '*nobody*' went and did it. Meantime, Mr. 'X' met with an accident and died.

Not anybody or somebody but everybody has to be mindful of the responsibility of the gospel work.

The concern is not sympathy or being sorrowful. As rightly said by David Livingstone, "Sympathy is no substitute for action." The concern is a deep desire to make the Lord known, its passion, and love for the Lord. Paul explains it perfectly, "It has always been my ambition to preach the gospel where Christ was not known..." (Rom 15:20). He is bothered about Christ but not people. To make it simple, Paul did not look for people groups who had not heard the gospel but he bothered about more where Christ was not preached. It seems to be the same but the focus is Christ. He is madly driven to make Christ known. That's the primary focus. That madness, love, passion towards the Lord is our pre-requisite. These days Christian workers often focus on people, projects, programs, presentations and peer activities.



> "Sympathy is no substitute for action"

This program-oriented of preaching the gospel, it's a dangerous task as equivalent to not preaching, sometimes more dangerous in closing the doors and hearts of the people. The list of unreached places, goals to be reached, inserting figures into the pages has been a routine task in the Christian church. Have we asked ourselves why we do this? Is it the love for God which drives us to the mission or organizational setup or framework? Highlighting one's achievements, motivating others because of success stories only brings competition but not compassion. Of course, these are not wrong but they may occupy the dominant part if priorities are misplaced. Paul highlights Christ but not the gospel activity.

"Don't wait for a feeling of love to share Christ with a stranger. You already love your heavenly Father and you know that this stranger is created by Him, but separated from Him. So take those first steps in evangelism because you love God. It is not primarily out of compassion for humanity that we share our faith or pray for the lost; it is, first of all, love for God." – **John Piper.**

We understand that concern towards people results from loving God. In simple terms, we share the lovely message to His beloved ones in a loving way because we are filled with the love of God.

## Conclusion

Once again, we landed upon the fundamentals of the Christian life. Courage comes from prayer and Concern arises from love for God. The ship is wrecked: people are carrying the wrath of God. A serious prayer for the courage to preach the gospel and sincere love for God to experience concern for people are the available lifeboats. Do you have these to start the rescuing activity? •

**Sundeep, Staff, Warangal**

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## వార్తలు

ప్రెసిడెంట్స్ కప్ షూటింగ్ టోర్నీలో భారత షూటర్లు మనూ భాకర్, రాహీ సర్నోబత్ మెరిశారు. మనూ భాకర్ 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం సాధించగా... రాహీ సర్నోబత్ 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో రజత పతకం కైవసం చేసుకుంది.



# చేయాల్సిన పని ఇంకా చాలా ఉంది

– డి.రాము

కరోనా వల్ల ప్రపంచ పరిస్థితులు ఒక్కసారిగా తలక్రిందులైనాయి. సహవాసంగా చాలా రోజులు కలవలేక, ప్రత్యక్షంగా చూసుకోలేని దయనీయ స్థితిలో వెళ్ళిపోయాం. అయితేనేమి, ప్రభువు మనకు సహాయకుడు కాబట్టి తొందరలోనే ఆన్‌లైన్ మీటింగ్స్‌కు అలవాటు పడి, ఆన్‌లైన్‌లోనే అందరూ కలుసుకునే ప్రయత్నం చేసాం. అయితే కొందరికి నచ్చింది, కొందరికి నచ్చలేదు. ప్రత్యక్ష అనుభూతి లేదని కొందరు, ఫర్వాలేదని కొందరు, తప్పదని కొందరు హాజరయ్యారు.

మరి ఆన్‌లైన్ పరిచర్య ఎలా ఉందని ఆలోచించినప్పుడు, చాలా మందిలో నిర్లక్ష్యం ఏర్పడి, అనేక మంది విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు స్తబ్దంగా అయిపోయారు. అలాగే ఆన్‌లైన్ పరిచర్య పేరిట, లేని అలవాటుకు బానిసై, ఎంతో విలువైన సమయాన్ని కోల్పోయి, నిరుత్సాహపడినవారు అనేకులు ఉన్నారు. ప్రభువు మనకప్పజెప్పిన పని ఇంకా చాలా ఉండగా మనకున్న నిరుత్సాహ పరిస్థితిని అధికమించడం ఎలా?

కాలాలు మారిన, మనుష్యులు మారిన మారని దేవుడు, అన్ని కాలాలకు సరిపోయినవాడు మన దేవుడు. కరోనాలాంటి ఇంకెన్ని అడ్డంకులు వచ్చినా, దేవుడే మనకు తోడని, యుద్ధం యెహోవాదేనని నమ్ముతూ, సంపూర్ణంగా ఆయన మీద ఆధారపడితే, మనలోని నిరుత్సాహాన్ని వీడి, విజయం సాధించవచ్చు. అయితే అది దేవుని మీద మనకున్న వ్యక్తిగత విశ్వాసాన్ని బట్టి, ఆత్మీయ పరిపక్వత మీద ఆధారపడి ఉంటుంది.

ప్రభువు మాటల్లో, "కోత విస్తారంగా ఉంది. పనివారు కొద్దిగా ఉన్నారు". అవును మన ముందు ప్రభువు ఉంచిన పని చాలా ఉంది. కానీ పరిస్థితులను బట్టి నిరుత్సాహపడి, కోత కోసే విషయంలో చాలామంది వెనుకబడ్డాం. కాలేజి మన కోత పొలం, విద్యార్థి మనకు విలువైన ఫలం కాదా? ఆ ఫలాన్ని కోయడానికి మనం సిద్ధపడకపోతే, మరి ఎవరు చేస్తారు? ప్రభువు పనిని జరిగించాలంటే, స్పష్టమైన దర్శనముండి పరిచర్యను సొంతం చేసుకొంటే తప్ప అర్థవంతంగా ప్రభువు పని జరిగించలేం. కరోనా సమయంలో దేవుడు మనకిచ్చిన టెక్నాలజీ చూసినప్పుడు చాలా ఆశ్చర్యమేస్తుంది. ప్రభువు పని చేయాలన్న తృష్ణ మనకుంటే, ఆయనే అన్నింటిని సమకూరుస్తాడు. ఇది మనందరి ప్రత్యక్ష అనుభవం కూడా. కాబట్టి సువార్త ఎలా ప్రకటించాలి, విద్యార్థులను ఎలా కలవాలి, పరిచర్య ఎటు పోతుందోనన్న నిరుత్సాహం మనకు అక్కర్లేదు. చక్కటి కమ్యూనికేషన్, మంచి

కాంటాక్ట్స్ దొరకడం, అన్ని రకాల కార్యక్రమాల్ని మనం పెట్టుకొన్న తీరు, దేవుని సహాయం అద్భుతం.

ప్రభువు పనిని జరిగించడంలో పౌలు చాలా ప్రత్యేకమైనవాడు, మాదిరి గలవాడు. ప్రభువు కొరకై తాను పడిన ప్రయాస, నిరుత్సాహ స్థితి, శ్రమలు, హింసలు వర్ణించలేనివి. అయితే తన మాటల్లో, "వెనుక ఉన్నవి మరిచి, ముందున్న వాటి కొరకై పరుగెత్తాలి. ఉన్నతమైన ప్రభువు ఇచ్చే బహుమానం కొరకై పరుగెత్తాలి. గురి యొద్దకే పరుగెత్తాలి" (ఫిలిప్పీ 3:13,14). పౌలు ఆ కాలంలో ఉన్న పరిస్థితులను, అవకాశాలను వాడుకొన్నాడు. కాబట్టే తన జీవిత చరమాంకంలో తిమోతికి వ్రాస్తూ ఇలా అంటాడు, "మంచి పోరాటం పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని, విశ్వాసం కాపాడుకొంటిని..." (2 తిమోతి 4:7). ప్రభువు పనిని సంపూర్ణంగా జరిగించాడు. ఇక తన కొరకు భూమి మీద ఏ పని మిగలలేదు. అన్నింటినీ చేసాడు. మరి మన జీవితం చరమాంకంలో, పౌలు లాంటి మాట మనం అనగలమా? రేపటికి గ్యారెంటీ లేని మన జీవితంలో ప్రభువు కోసం తీవ్రత కలిగి పని చేయకపోతే... నిరుత్సాహ స్థితిలోనే ఉండిపోతూ, మిగిలి ఉన్న పనిని చేయకపోతే ప్రభువుకు ఏమని లెక్క అప్పజెప్తుతాం?

కాబట్టి ఆలోచిద్దాం! దేవుడు తన పనిని మన ద్వారా జరిగించడానికి ఖచ్చితమైన ప్రణాళిక కలిగి ఉంటాడు. మొదటగా ఆ ప్రణాళిక ఏమిటో, ఆయన చిత్తం మన పట్ల ఏమై ఉన్నదో అర్థం చేసుకొని పరిచర్యలో పాల్గొంటే, చక్కటి ఫలాన్ని కోయగలం, చూడగలం. స్పష్టమైన దర్శనంతో ప్రభువు మనకిచ్చిన ఈ పరిచర్యను జరిగించడానికి దేవుడు ఎన్నో పద్ధతులను మన ముందుంచాడు. ఆన్‌లైన్‌లోనా లేక ఆఫ్‌లైన్‌లోనా అనేది ప్రాముఖ్యమైనది కాదు. మార్గాన్ని సిద్ధపరిచేది ఆయనే. పని జరిగించేది కూడా ఆయనే. మనం మధ్యవర్తులం, ఆయన వార్తను చేరవేసే రాయబారులం మాత్రమే. నేలను సిద్ధపరచి, వాక్యమనే విత్తనం వేయడం మన బాధ్యత. కానీ నేటి దినాల్లో ఏమవుతుంది? మనలో చాలా మందిలో నిర్లక్ష్యం లేదా నిరుత్సాహం ఎక్కువై, ఎవరో చెబితే తప్ప చేసే పరిస్థితిలో ఉన్నాం. అలా ఉండడం, చేయడం ప్రభువు పని అనబడదు.

ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన వార్త వెళ్లితనంగా ఉన్న ఈ లోకంలో, నిజమైన సువార్తికులంగా, ప్రభువు కోసం తీవ్రత కలిగిన సైనికులంగా ఉంటే తప్ప ప్రకటించలేం. అలా ఉన్నప్పుడు, ఎన్ని అడ్డంకులు, శ్రమలు, బాధలు, హింసలు, అవమానాలు ఎదురైనా నిరుత్సాహపడక పని చేస్తాం.

పరిస్థితులను బట్టి భయపడక, ప్రస్తుత కాలంలో మన కోసం మిగిలి ఉన్న ప్రభువు పనిని పాడుచేయక, నిరుత్సాహపడక, భయపడి, దేవుడు మన ద్వారా జరిగించులాగున ప్రార్థిద్దాం! సిద్ధపడుదాం. ●


**డి.రాము,** లెక్చరర్ ఇన్ మాథ్స్, టియస్ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల. ప్రస్తుతం కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్నారు

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## TRIBUTE TO Bro.THALLORY BENJAMIN FRANKLIN

Bro.T.B.Franklin was a pioneer in Nalgonda. He worked as a Regional Secretary of West Telangana. He worked in all three regions of A.P state. The only man who held the positions of Treasurer, Secretary and the President of UESI-AP. He was the former President and SDC member of UESI-TS. He is the trustee and Treasurer of UESI-PT. He was a diligent student of God's word, an excellent teacher and an able leader. He discipled many at Nalgonda, Kanigiri, in Orissa, at Anantapur and in the twin cities. He was promoted to glory on Nov 8, 2021. Please pray for the comfort of the bereaved family.





# జెకర్యా

– బ్యాలా హరిబాబు

“
**దేవుడు చెప్పమన్న విషయాల్ని చెప్పాలి**
**దేవుడు చెప్పమన్న సమయంలో చెప్పాలి**
**దేవుడు చెప్పమన్న విధానంలో చెప్పాలి**
**దేవుడు చెప్పమన్న వారికి చెప్పాలి**

జెకర్యా బైబిల్‌లో అతిసుపరిచితమైన పేరు. హీబ్రూలో “దేవుడు గుర్తుంచుకుంటాడు” అని అర్థం. ఇది హీబ్రూ పదం “జఖర్” అంటే “గుర్తుంచుకోవడం” మరియు ఇశ్రాయేలు దేవుని పేరులో ఒకటైన “యాహ్” అంటే “దేవుడు” నుండి వచ్చింది.

పాత నిబంధనలో జెకర్యా అను పేరు గల ముగ్గురు వ్యక్తులు కనిపిస్తారు.

1. జెకర్యా, ఇశ్రాయేలు 14వ రాజైన యరొబాము కుమారుడు (క్రీ.పూ. 753లో 6 నెలలు పరిపాలించాడు) (2 రాజులు 15:8).

2. రాజైన అహజ్యా మరియు యూదా రాజైన యోవాషు కాలంలో ప్రధాన యాజకుడైన యెహోయాదా కుమారుడు జెకర్యా (2 దిన 24:20).

3. యూదా రాజ్యంలో యాజకుడు, ప్రవక్తయైన బెరక్యా కుమారుడు జెకర్యా. 12 మంది చిన్న ప్రవక్తలలో ఒకడు. అతని రచనలే జెకర్యా పుస్తకం (జెకర్యా 1:1).

4. కొత్త నిబంధనలో జెకర్యా, యాజకుడును ఎలీసబెతు పెనిమిటి మరియు బాప్తిసమిచ్చు యోహానుకు తండ్రి (లూకా 1:36, 67-79).

యాజకుడైన యెహోయాదా కుమారుడైన జెకర్యా గూర్చి కేవలం 2 దిన 24:20-22లో రెండు విషయాలను చూడగలం. 1. దేవుని ఆత్మతో ప్రవచించడం 2. చనిపోయే ముందు అతడు చేసిన ప్రార్థన. అతని గురించి తక్కువగా వ్రాయబడినప్పటికీ దేవుని కోసం పాపాన్ని వ్యతిరేకిస్తూ, ఖండిస్తూ ప్రభావంతంగా జీవించాడు.

**పూర్వపరాలు**

క్రీస్తుపూర్వం 9వ శతాబ్దం మధ్యలో, ఇశ్రాయేలు, యూదా ప్రాంతాలను పాలించిన వారు యెహోవాను విడిచి చెడునడత నడిచారు. వీరిలో యెహోరాము, అజర్యా, అతల్యా ఉన్నారు (2 దిన 21:22).

ఆ తరువాత కాలంలో 70 సం॥రాలు యూదా రాజ్యాన్ని ఇద్దరు రాజులు పరిపాలించారు. రాజైన యోవాషు (835-779) మరియు రాజు అమజ్యా (796-767).

“యెహోరాము” 8 సం॥రాలు ఇశ్రాయేలు రాజుగా ఎవరికీ ఇష్టం లేనివాడై చనిపోయెను (21:20). అతని భార్య “అతల్యా” ఒమ్రీ కుమార్తె (22:2). కుమారుడు “అహజ్యా”. అతల్యా దుర్మార్గంగా ప్రవర్తించుట అహజ్యాకు నేర్పించింది. అతను దేవుని దృష్టికి చెడునడత నడిచెను. అహజ్యా మరణంతో తల్లియైన అతల్యా యూదా సంబంధులగు రాజవంశం వారిని హతం చేసి ఆమె దేశాన్ని పరిపాలించింది.

**యెహోయాదా**

అహజ్యా సహోదరి అయిన “యెహోషబతు” అహజ్యా కుమారుడైన “యోవాషును” దొంగిలించి అతల్యాకు కనిపించకుండా 6 సం॥రాలు దేవుని మందిరంలో దాచిపెట్టింది. ఈమె యాజకుడైన “యెహోయాదా” భార్య. ఏడవ సం॥ యెహోయాదా ధైర్యం తెచ్చుకుని యెహోవా దేవుని మందిర ఆవరణంలో భద్రంగా యోవాషును రాజుగా పట్టాభిషేకం చేశాడు. శతాధిపతులు అతల్యాను రాజనగరు వద్ద చంపేశారు.

యెహోయాదా ప్రధాన యాజకుడుగా జనులందరితో, రాజుతో యెహోవా వారై ఉండాలని నిబంధన చేయించాడు. మోషే ధర్మశాస్త్రంలో వ్రాసిన ప్రకారం జరిగించాడు. బాలుడైన రాజు యోవాషుకు (7 సం॥రాలు) సంరక్షకుడిగా, సలహాదారుడిగా, ప్రధాన యాజకుడిగా, ఆలయ కాపలదారుడిగా, లేవియులను నడిపించడం చేశాడు. యెహోయాదా వృద్ధుడై 130సం॥రాల వయసులో మరణించెను (14:15). అతడు ఇశ్రాయేలీయులలో దేవుని దృష్టికి, తన యింటి వారి దృష్టికి మంచివాడై ప్రవర్తించెను. దావీదు పట్టణమందు రాజుల దగ్గర అతని పాతిపెట్టిరి (24:15,16).

**యోవాషు**

యెహోయాదా బ్రతికినంత కాలం యోవాషు యెహోవా దృష్టికి యదార్థంగా ప్రవర్తించాడు (24:12,14). తరువాత యూదా అధిపతుల మాటకు ప్రభావితమవ్వడంతో జనులు పితరుల దేవుడైన యెహోవాను, మందిరమును విడిచి, దేవతాస్తంభాలకు, విగ్రహాకు పూజ చేశారు (24:18). దేవుడు తన వైపుకు త్రిప్పుకోవాలని ప్రవక్తలను పంపించినా వారు దేవుని మాటను తిరస్కరించారు.

యెవాషుది మంచి ప్రారంభం కానీ విచారకరమైన ముగింపు. అతను దైవభక్తిగల యెహోయాదా ప్రభావంలో ఉన్నప్పుడు మంచి చేశాడు. విగ్రహారాధనకి దారితీసిన యూదా నాయకుల ప్రభావంతో చెడు చేశాడు. వారు తమ పాపాన్ని పునరావృతం చేయకూడదు కానీ పునరావృతం చేశారు. అయితే దేవుడు దయ, కరుణ గలవాడు గనుక వారిని సమకూర్చాలని కోరుకున్నాడు. చివరగా "దేవుని ఆత్మ" యాజకుడగు యెహోయాదా కుమారుడైన "జెకర్యా" మీదకి వచ్చింది (2 దిన 24:20–22).

**జెకర్యా లక్షణాలు**

1. జెకర్యా యాజకుడు దేవుని ఆత్మ పొందిన వ్యక్తి.
2. దేవుని మాటలు ఉన్నది ఉన్నట్టు నిర్మొహమాటంగా చెప్పిన వ్యక్తి
3. ధైర్యవంతుడు– అధిపతులు, ప్రజలు, రాజు విగ్రహారాధికులులగా, దేవుని మాట వినని వారుగా, గర్విష్టులుగా, దేవుని చిత్తానికి వ్యతిరేకంగా కుట్ర చేసేవారు ఉన్నా ధైర్యంగా ప్రవచించాడు. ఫలితంగా చోటు చేసుకున్న పరిణామాలను భరించాడు. ప్రతికూల పరిస్థితులకు బాధ్యత వహించాడు.
4. పాపాన్ని యెత్తి చూపే దేవుని మాటలను ప్రవచిస్తే, ప్రాణం కోల్పోవాల్సి వస్తుందని తెలిసి కూడా సిద్ధపడ్డాడు.
5. త్యాగ్యపూరితమైన జీవితం– దేవుని చిత్తం జరిగించడానికి తన జీవితాన్ని త్యాగ్యం చేశాడు
6. తన తండ్రి చేసిన సహాయం మరచి, నిబంధనను మరచిన వారి కుట్రకు బలైన నిస్సహాయుడైన మంచి యాజకుడు.
7. వారు మరణించబోతున్న వ్యక్తిగా మాత్రమే జెకర్యాను చూశారు. వాస్తవాన్ని తెలియజేసిన యాజకుని నోరు మూయించాలని అనుకున్నారు కానీ జెకర్యా "దేవుడు దృష్టించి విచారణలోకి తేవాలని" ప్రార్థించాడు.
8. జెకర్యా ప్రవచించిన విధంగా యెరూషలేం, యూదా దేశాన్ని దేవుడు సిరియా చేతికి అప్పగించాడు. సిరియా చిన్న సైన్యమైనా శేషం లేకుండా జనులను, అధిపతులను హతం చేసి వారి ధనాన్ని తీసుకువెళ్ళారు.
9. యోవాషు రాజుపై అతని సేవకులు కుట్రచేసి చంపారు. విగ్రహారాధనకు తరచుగా శిక్ష మరణమని తెలుస్తుంది.

**నేర్చుకోవలసిన పాఠాలు**

1. దేవుని ఆజ్ఞలకు, మాటలకు విధేయత చూపాలి. ఆజ్ఞ అతిక్రమమే పాపం.
2. దేవుడు అలాగే ప్రజలు చేసిన ఉపకారమును మరచి పోకూడదు.
3. దేవుడు పాపమును/తప్పును తెలియచేసినప్పుడు సమర్థించుకోకుండా పశ్చాత్తాపపడాలి, సరిదిద్దుకోవాలి.
4. నాయకులు తమ సిద్ధపాటులో, కార్యాచరణలో ప్రభావభరితమైన దైవిక లక్షణాలను చూపించాలి. అవిధేయత నాశనానికి దారి తీస్తుంది. నాయకులు ప్రభావితం చేయాలి కాని కుట్ర చేయకూడదు.
5. దేవుని ఆత్మ మనతో ఉంటే ఆయన కృప తోడుగా ఉంటుంది. దేవుని ఆత్మ నడిపింపు లేకుంటే దేవుని సేవించలేం, విజయాన్ని చూడలేం.
6. దేవుడు మనలను ఆయా స్థానాలకు ప్రతినిధులుగా ఎన్నుకొన్నప్పుడు మన మాట తప్పును ఖండించే విధంగా ఉండాలి కానీ ఇతరుల ప్రభావాలకు లోనుకాకూడదు. బలమైన వ్యక్తిత్వ స్వభావం కలిగియుండాలి.
7. యెహోయాదా వలె మంచి మెంటార్, గైడ్‌గా విద్యార్థులను ప్రభువులో నడిపించుట, వారి ఆత్మీయ అభివృద్ధికి పాటుపడాలి.
8. సువార్త ప్రకటించుటకు, దేవుని చిత్తాన్ని చేయుటలో శ్రమలు, నిందలు, సమస్యలు ఎదుర్కొనుటకు సిద్ధపడాలి.
9. దేవుడు చెప్పమన్న విషయాల్ని, చెప్పమన్న సమయంలో చెప్పాల్సిన వారికి చెప్పాలి. సత్యాన్ని సత్యంగానే చెప్పాలి. ఆయన చెప్పమన్న విధానంలోనే చెప్పాలి.
10. దేవుని స్థానాన్ని దొంగలించే విగ్రహాలు (అధికారం, ఘనత, ధనం...) హృదయంలో నుండి తొలగించాలి.

**ముగింపు**

ఆత్మీయ నాయకత్వం అవసరత ఉంది. పరిశుద్ధాత్ముని స్వాధీనంలోనికి మన వ్యక్తిత్వం రావాలి. దేవుని ఆత్మ నడిపింపు, విధేయత కలిగి, నశించిపోయే విద్యార్థులను రక్షణలోకి నడిపించుటకు, ధైర్యంగా ఎదురయ్యే సమస్యలను, సవాళ్ళను ఎదుర్కొనుటకు సిద్ధపడాలి. దేవుడు మనకిచ్చిన విద్యార్థులను ఎంతో జాగ్రత్తగా వారిని మెంటరింగ్ చేయుటలో, గైడ్ చేయుటలో సహకరిద్దాం. ప్రలోభాలకు లొంగకుండా రాజీపడని జీవితాలు జీవిద్దాం.

"తప్పును తప్పుగా ఖండించకపోతే నాయకులుగా తప్పుడు బోధల్ని/బోధకుల్ని ఎలా ఎదుర్కొనగలం?"

**బ్యూలా హరిబాబు,** వరంగల్

✦✦✦✦✦✦✦✦

## UESI -TS FOCUS AREAS FOR 2021-23

- **To protect** all EU students through mentoring and personal care.
- **To preach** the Gospel to all students through regular methods.
- **To break** new grounds for colony and village students' evangelism.
- **To explore** new avenues in reaching students through social media.
- **To upgrade** EU's status from unreached center's to affiliated EU's.
- **To form** revenue divisional wise ministry for reaching 33 districts.
- **To strength** district pioneering teams for reaching pioneering places.

# E-CAMP REPORTS

## SUNCITY ZONE EVANGLISTIC CAMP FOR BOYS



| | |
|---|---|
| Total Students | : 19 |
| First Timers | : 10 |
| Second Timers | : 03 |
| Accepted | : 05 |
| Senior Students | : 01 |
| Men Graduates | : 15 |

**Praising Points**

1. EC completed successfully.
2. Five students accepted Jesus Christ as a personal savior.

**Prayer Points**

1. Pray to start EBS in Hostel.
2. Pray for to start MPC.

- Narsaiah, Camp Co-ordiantor

## SUNCITY ZONE EVANGLISTIC CAMP FOR GIRLS



| | |
|---|---|
| Total Students | : 23 |
| First Timers | : 14 |
| Second Timers | : 01 |
| Accepted | : 05 |
| Senior Students | : 03 |
| Lady Graduates | : 16 |

**Praising Points**

1. EC completed successfully.
2. Five students accepted Jesus Christ as a personal savior.

**Prayer Points**

1. Pray to start MPC.

- Anandhini and Deepthi
Camp Co-ordiantors

## HYDERABAD NORTH DIVISION E-CAMP FOR GIRLS



| | |
|---|---|
| Total Students | :15 |
| First Timers | :12 |
| Second Timers | :03 |
| Recommitted | :06 |
| Graduates | :10 |

**Praising Points**

1. By God's grace, camp went very well.
2. Praise God for committed students and camp ended with a surplus.

**Prayer Points**

1. Pray for committed students and follow up.

- Rama, Divisional I/C for girls

## HYDERABAD EAST DIVISION E-CAMP FOR GIRLS



| | |
|---|---|
| Total students | : 19 |
| First timers | : 11 |
| Senior students | : 08 |
| Graduates | : 06 |

**Prasing Points**

1. First time attended 11 students
2. Active involvement of Hayathnagar students

**Prayer Points**

1. Pray for first time attended 11 girls.
2. Regular Bible studies (EBS, BBS).

- Akhila, Camp Co-ordiantor

"We have to pray with our eyes on God not on the difficulties" - Oswald Chmbers



# నవంబర్ 2021 ప్రార్థనాంశాలు

**సెంట్రల్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి - సహో. జి. జోషి
స్టాఫ్:
హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ -సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్
స్టాఫ్ కో-ఆర్డినేటర్: వికారాబాద్ - బి.రామకృష్ణ

**కొంపల్లి:** జరిగిన కంబైన్డ్ గ్యాదరింగ్, బ్రదర్ సుబ్బారావు కొత్త కాలేజ్‌ను ప్రారంభించినందుకు, బ్రదర్ నరసింహ రాజుకు వచ్చిన ఉద్యోగాన్ని బట్టి స్తుతించండి.

స్థానిక పరిచర్య, సిస్టర్ జోలి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**సనత్‌నగర్:** నూతన కమిటీ, ఇయు మరియు ఇజియఫ్ బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

గవర్నమెంట్ ఉద్యోగం కోసం సిద్ధపడుతున్న సిస్టర్ రజిత, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కాపుదల, ఆన్‌లైన్ ఇజియఫ్, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

పరిచర్యలో దేవుని నడిపింపు, అందరి ఆత్మీయ ఎదుగుదల, నూతన కాంటాక్ట్స్, ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్, యంపిసిలు, కోవిడ్ పరిస్థితుల్లో అందరి కాపుదల, తండ్రిని కోల్పోయిన విద్యార్థి ప్రిన్సి కుటుంబ ఆదరణ, ఇజియఫ్ క్రమంగా కొనసాగునట్లు, అందరు క్రమంగా హాజరగునట్లు, ఇజియఫ్ కమిటీ కొరకు ప్రార్థించండి.

**హయత్‌నగర్:** జరిగిన ఈసి, సిస్టర్ శ్రీలత సుఖ ప్రసవాన్ని బట్టి, దేవుడనుగ్రహించిన పాప, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

బ్రదర్ రంగారావు ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ జానకిరాం కుటుంబ రక్షణ, బ్రదర్ విజయ్ ఇంటి నిర్మాణం, పిల్లల చదువు. బ్రదర్ గాబ్రియేల్ ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ బాలాజి పరిచర్యలో చొరవ చూపించునట్లు, బ్రదర్ శ్రీను వివాహం, బ్రదర్ పాల్‌కు గవర్నమెంట్ ఉద్యోగం వచ్చునట్లు, బ్రదర్ కోటేశ్వరరావు పిల్లల చదువు, ఆర్థిక అవసరాలు, సిస్టర్ రత్న ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కాపుదల, బిబియస్, ఇజియఫ్‌లు క్రమంగా జరుగుతున్నందుకు, కొంతమంది గ్రాడ్యుయేట్స్ జీతాల్లో కోత ఉన్నప్పటికీ పరిచర్యకు సమృద్ధిగా ఇవ్వగలుగుతున్నందుకు, వేలడిక్టరీ, ఇనాగురల్, యుఇయస్ఐ డే మంచిగా జరిగినందుకు, సిస్టర్ పుష్ప వివాహం, బ్రదర్ శ్యాం వివాహం మంచిగా జరిగినందుకు స్తుతించండి.

కోవిడ పరిస్థితుల్లో అందరి భద్రత, కాపుదల, జరగనున్న గాస్పల్ ఈవినింగ్, ఈసి, విద్యార్థులు క్రమమైన ప్రార్థనా జీవితాన్ని కలిగియుండునట్లు, ఇతర విశ్వాసాల నుండి ప్రభువునంగీకరించిన వారికి మంచి మెంటరింగ్, అవివాహిత, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్, సిస్టర్ సునీత రామకృష్ణ తండ్రికి కాన్సర్ నుండి సంపూర్ణ స్వస్థత, నూతన ఇయు, ఇజియఫ్ కమిటీలు, ఇజియఫ్ ఫిజికల్ గ్యాదరింగ్‌కు సిద్ధపడుచుండగా దేవుని కాపుదల కొరకు ప్రార్థించండి.

**వికారాబాద్:** సియంటిసికి వెళ్ళిన 6 మంది విద్యార్థులు, బ్రదర్ నాని వాళ్ళ అక్కకు సేఫ్ డెలివరీ, బేబీ బాయ్‌ని అనుగ్రహించినందుకు స్తుతించండి.

జరగనున్న గాస్పల్ రిట్రీట్ కొరకు ప్రార్థించండి.

**జీడిమెట్ల:** ఇంతవరకు దేవుని నడిపింపు, కాపుదల, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, విద్యార్థినీల బైబిల్ స్టడీస్, యుఇయస్ఐ ప్రేయర్ డే మంచిగా జరిగినందుకు స్తుతించండి.

జరగనున్న గాస్పల్ ప్రోగ్రామ్స్, సిస్టర్ ప్రసన్న ఆశోక్ సుఖప్రసవం కొరకు ప్రార్థించండి.

**ఏయూజా జోన్:** సిస్టర్ ప్రియదర్శిని పి.హెచ్‌డి పూర్తి చేయగలిగినందుకు స్తుతించండి.

సిస్టర్ దీప కోర్టు కేసు, సిస్టర్ మనీష ఉన్నత చదువులు, ఆష్రయ్ ఆరోగ్యం, బ్రదర్స్ కళాధర్ మరియు సత్యనారాయణకు హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ కొరకు ప్రార్థించండి.

**రామంతపూర్:** గాస్పల్ ఈవినింగ్, ఈసికి హాజరైన విద్యార్థులు, దేవుని కాపుదల, భద్రతను బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ స్టడీస్, ఆత్మీయ ఎదుగుదల, రెగ్యులర్ యంపిసిలు, బైబిల్ స్టడీస్, గర్ల్స్ పరిచర్య మరియు నూతన పరిచయాలు, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్, వారి పిల్లల చదువులు కొరకు ప్రార్థించండి

**ఉత్తర తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ - సహో. బి. విజయ్ కుమార్
మెదక్ - సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్:
సంగారెడ్డి - సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
కామారెడ్డి-సహో.సి.సిహెచ్.నాగరాజ్

**బాన్స్‌వాడ:** క్రమంగా జరుగుతున్న ఇజియఫ్‌ను బట్టి స్తుతించండి.

**నిజామాబాద్ జోన్-1:** జరిగిన యుఇయస్ఐ డే, ప్రేయర్ డే, ఇనాగురల్, యల్.టి క్యాంప్‌ను బట్టి స్తుతించండి.

సిస్టర్స్ జ్యోతి, ప్రణీతల సుఖప్రసవం, యల్.టి.లో నిర్ణయాలు తీసుకున్న 26 మంది విద్యార్థులు, వారి ఆత్మీయ ఎదుగుదల, కోవిడ్ వలన తల్లిని కోల్పోయిన అక్షిత మరియు తన కుటుంబ సభ్యుల ఆదరణ కొరకు ప్రార్థించండి.

**జహీరాబాద్:** ఇంతవరకు పరిచర్యలో దేవుని నడిపింపు, పైడిగుమ్మల్‌లో బిబియస్ ఆరంభమైనందుకు, ఇజియఫ్ అఫిలియేషన్ అయినందుకు, క్రమంగా జరుగుతున్న ఇజియఫ్, బిబియస్‌లు, సిస్టర్ సుమలత వివాహంలో దేవుని నడిపింపును బట్టి స్తుతించండి.

స్థానికంగా, చుట్టుప్రక్కల గ్రామాలలో పరిచర్య విస్తరణ, నవంబర్ 18న బ్రదర్ రోశయ్య వివాహం, ఈసికి హాజరైన 7గురు విద్యార్థులు, బ్రదర్ అనిల్‌కు ఉద్యోగం, యంపిసిలు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, అందరికి మంచి ఆరోగ్యం, భద్రత, సిస్టర్ సునంద ఉద్యోగం, వివాహం, బ్రదర్ దిలిప్ ఉద్యోగం, పరిచర్య, కుటుంబాన్ని బాలెన్స్ చేసుకొనేటట్లు, సిస్టర్ దీపిక రక్షణ, సిస్టర్ సుమలత వివాహ ఏర్పాట్లలో దేవుని సహాయం, నడిపింపు కొరకు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** ఈసిని బట్టి, ఉదయం, సాయంత్రం ప్రార్థనలు క్రమంగా జరుగుతున్నందుకు, బ్రదర్ ఇమ్మానుయేల్ ఆరోగ్యం కోలుకుంటున్నందుకు స్తుతించండి.

బిబియస్, ఇబియస్, బైబిల్ స్టడీస్, యంపిసిల కొరకు, జలుబు మరియు జ్వరంతో బాధపడుతున్న పిల్లలు కెవిన్, స్మైలి, అక్షయ్, పాల్ కొరకు, స్టాఫ్ కుటుంబం కొరకు ప్రార్థించండి.

**పఠాన్‌చెరువు:** జరిగిన ఈసి ఫాలోఅప్, పఠాన్‌చెరువు, బండ్లగూడ, ఇస్నాపూర్‌లలో బిబియస్‌లు క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

అందరి కాపుదల, భద్రత, విద్యార్థుల చదువు మరియు గ్రాడ్యుయేట్స్ ఉద్యోగాలు. బ్రదర్ ప్రసాద్ తల్లి ఆరోగ్యం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, వివాహాల కొరకు ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ - సహో. వెంకటస్వామి
స్టాఫ్:
కోదాడ - సహో.సి.హెచ్. ప్రభాకర్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: మహబూబ్‌నగర్ - సహో. రాజ్ కుమార్
స్టాఫ్ కో-ఆర్డినేటర్: నల్గొండ - సహో.సుధాకర్

**షాద్‌నగర్:** కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

ఇబియస్, బిబియస్, ఇజియఫ్‌లు క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**హుజూర్‌నగర్:** విద్యార్థినీల ఈసి మంచిగా జరిగినందుకు, అంగీకరించిన 98 మంది విద్యార్థులు, జరిగిన ఫాలోఅప్‌ను బట్టి, బైబిల్ స్టడీస్ ప్లాన్ చేసినందుకు స్తుతించండి.

అందరి కాపుదల, భద్రత, బైబిల్ స్టడీస్, యంపిసిలు క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, ఇంటర్ ఎగ్జామ్స్, ప్రేయర్ వాక్స్ రెగ్యులర్‌గా జరుగునట్లు, పరిచర్యలో అందరి చొరవ కొరకు ప్రార్థించండి.

**మిర్యాలగూడ:** ఈసికి హాజరైన 5గురు బాలురు, 3గురు బాలికలను బట్టి స్తుతించండి.

హాజరైన విద్యార్థులకు ఫాలోఅప్, వారి ఆత్మీయ ఎదుగుదల, విద్యార్థుల చదువు, బైబిల్ స్టడీస్ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**జడ్చర్ల:** కోవిడ్ పరిస్థితుల్లో దేవుని నడిపింపు, భద్రత, ఈసి నిర్వహించగలిగినందుకు స్తుతించండి.

ఈసికి హాజరైన వారి కొరకు, ఫాలోఅప్ నిమిత్తం ప్రార్థించండి.

**ఈస్ట్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
ఖమ్మం - సహో.సుధాకర్
వరంగల్ - సహో.టి.నాగరాజ్
స్టాఫ్:
వరంగల్ - సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
స్టాఫ్ కో-ఆర్డినేటర్: ఖమ్మం - సహో.పి.నాగేశ్వరరావు

**వరంగల్:** ప్రస్తుత పరిస్థితులలో దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

రాబోయే 3వ వేవ్ నుండి దేవుని కాపుదల, పరిచర్యలో దేవుని నడిపింపు, విద్యార్థుల చదువులు, ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్న వారి కోసం, స్టాఫ్ బ్రదర్ సందీప్ కుటుంబ కాపుదల, ఆరోగ్యం, పరిచర్య, కుమారుడి చదువు, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, కె.యు. క్యాంపస్ విద్యార్థుల రక్షణ, ఇయు విద్యార్థుల చదువు, ఆత్మీయ ఎదుగుదల, పరిచర్యలో చొరవ, భారంతో దేవుని సేవించునట్లు, వారి తల్లిదండ్రుల రక్షణ, సీనియర్ విద్యార్థులు మరియు సింగిల్ గ్రాడ్యుయేట్‌ల భవిష్యత్తు, వివాహాలు, ఫలభరితమైన బైబిలు స్టడీస్ కొరకు ప్రార్థించండి.

**అశ్వారావుపేట:** ఇజియఫ్ ప్రారంభించులాగున, నూతన గ్రాడ్యుయేట్స్ చేర్చబడుటకు ప్రార్థించండి.

**మధిర:** సిరిపురంలో జరిగే బిబియస్ బట్టి స్తుతించండి.

గాస్పల్ ఈవినింగ్, నవంబర్ 13-14 తేదిలలో జరిగే ఈసి నిమిత్తం ప్రార్థించండి.

**కల్లూరు:** జరిగిన గాస్పల్ ఈవినింగ్, నూతనంగా చేర్చబడిన గ్రాడ్యుయేట్, నూతన పరిచయాలను బట్టి స్తుతించండి.

రెగ్యులర్ ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్, బ్రదర్స్ సురేష్, సుధాకర్ ఫ్యామిలీస్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ బ్రదర్ కార్తీక్, సిస్టర్ సుచిత వివాహాల కొరకు ప్రార్థించండి.

**సత్తుపల్లి:** బ్రదర్ మల్లిఖార్జున్‌కు దేవుడనుగ్రహించిన ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

బ్రదర్ మల్లిఖార్జున్ కుటుంబ రక్షణ, పరిచర్యను బ్యాలెన్స్ చేసుకొనునట్లు ప్రార్థించండి.

**ఖమ్మం:** బ్రదర్ సురేష్ ట్రాన్స్‌కో జెఎల్ఎమ్‌గా ఎంపికైన దానిని బట్టి స్తుతించండి

ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు గాస్పల్ ఈవినింగ్ కొరకు ప్రార్థించండి

**భద్రాచలం:** రెగ్యులర్‌గా, భౌతికంగా జరిగే ఇజియఫ్, జరిగిన కంబైన్డ్ గ్యాదరింగ్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థులు, గ్రాడ్యుయేట్ల ఆరోగ్యం మరియు ఆత్మీయ ఎదుగుదల, ఇయు కమిటీ, ఈసికి సిద్ధపాటు కోసం ప్రార్థించండి.

**కారేపల్లి:** బ్రదర్ రాముకు రక్షణ, దేవుని కృపను బట్టి స్తుతించండి.

బ్రదర్ రాము పోటీ పరీక్షలకు సరైన, క్రమమైన సిద్ధపాటు, ఆత్మీయ ఎదుగుదల, తల్లిదండ్రుల రక్షణ, గాస్పల్ మీటింగ్స్, పూర్వ విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల కోసం ప్రార్థించండి.

**కొత్తగూడెం:** పాండమిక్ సమయంలో దేవుని కాపుదల, అక్టోబరు

26న బాయ్స్ కోసం నిర్వహించబడిన గాస్పల్ ఈవినింగ్‌ను బట్టి స్తుతించండి.

గర్ల్స్‌కు, బాయ్స్‌కు ఇబియస్ పునఃప్రారంభించడానికి, స్థానిక విద్యార్థులను చేరుకోవడానికి గ్రాడ్యుయేట్ల చొరవ, కొత్తగూడెం డివిజన్‌లో బాయ్స్, గర్ల్స్ కోసం 13, 14 నవంబర్ తేదీలలో నిర్వహించబడే ఈసి కొరకు ప్రార్థించండి.

**నార్త్ తెలంగాణ**

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్ రావ్**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
**ఆదిలాబాద్ - సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)**
**కరీంనగర్ - సహో.డి.రాము**
**స్టాఫ్:**
**కరీంనగర్ - సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ :ఆదిలాబాద్ - సహో. సి.రఘుపతి**
**స్టాఫ్ కో-ఆర్డినేటర్ : మంచిర్యాల - సహో. కె.కిరణ్ కుమార్**

**కరీంనగర్:** డివిజన్‌ల వారీగా జరిగిన 3 ఈసిలకు 68 మంది హాజరైన దానిని బట్టి, రక్షణ పొందిన వారికి ఫాలోఅప్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

ఈసికి హాజరైన వారి ఆత్మీయ ఎదుగుదల, స్థానిక బైబిల్ స్టడీస్‌కు క్రమంగా హాజరగునట్లు, పరిచర్యలో క్రమంగా పాల్గొనేటట్లు ప్రార్థించండి.

**జేఎన్‌టీయూ కొండగట్టు:** క్యాంపస్ తిరిగి తెరువబడినందుకు స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రాంకు సిద్ధపాటు, విద్యార్థుల చదువు మరియు ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**కాటారం:** ఈసికి హాజరైన వారికి 5జి క్యాంప్ జరిగినందుకు, ఇంతవరకు అందరికి భద్రతను బట్టి స్తుతించండి.

అనారోగ్యంతో ఉన్న బ్రదర్ రాము (డిసి) వాళ్ళ బాబు కొరకు, విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్‌ల ఆత్మీయ ఎదుగుదల, అవివాహిత, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**గోదావరిఖని:** కోవిడ్ పరిస్థితుల్లో దేవుని నడిపింపు, భద్రత, సిస్టర్ వాణి శివకుమార్ కుమార్తె హన్నా డెంగ్యూ నుండి పూర్తిగా కోలుకున్నందుకు స్తుతించండి.

విద్యార్థినీ విద్యార్థులకు ఇబియస్ ప్రారంభించునట్లు, చర్చి విద్యార్థులను బైబిల్ స్టడీస్‌కు వచ్చుటకు ప్రోత్సహించునట్లు, బైబిల్ స్టడీస్ ఫిజికల్‌గా ఆరంభమగునట్లు, ప్రేయర్ వాక్స్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, సీజనల్ జ్వరాలతో బాధపడుతున్న బ్రదర్స్ నగేష్, డేవిడ్, సిస్టర్ కుమారిల కొరకు, గ్యాస్ట్రిక్ సమస్యతో ఉన్న బ్రదర్ శ్రీనివాస్, బ్రదర్ జోసఫ్‌కు రామగుండం ట్రాన్స్‌ఫర్, బ్రదర్ ఆనంద్ కోర్టు కేసు కొరకు ప్రార్థించండి.

**మెట్‌పల్లి:** ఇంతవరకు దేవుని నడిపింపు, కాపుదల, బ్రదర్ అగయ్య గారి కుమార్తె సుఖప్రసవమును బట్టి స్తుతించండి.

బ్రదర్ అగయ్య కుటుంబ రక్షణ, జరగనున్న పరిచర్య, విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యలో చొరవ చూపించునట్లు, చదువు, ఉద్యోగం, పరిచర్యను బ్యాలెన్స్ చేసుకొనేటట్లు, అవివాహిత, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**జమ్మికుంట:** పరిచర్యలో ఇంతవరకు దేవుని నడిపింపు, భద్రత, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

కళాశాలల్లో నూతన కాంటాక్ట్స్, సిస్టర్ ఎస్తేర్ రాజ్‌కుమార్ సుఖప్రసవం కొరకు ప్రార్థించండి.

## TEENS Evangelistic Camp 2021 - "REVISITING LIFE"

### Praise God for

1. 40 registered students (mostly Graduate Kids) who attended the camp.
   - 27 Students who rededicated to the Lord. Students could understand the decision they made earlier - "Accepting Jesus Christ as their personal Saviour" and learned how to live for Christ.
   - 3 Students who accepted Jesus Christ as Saviour in this camp.
2. Our Resource persons: Br.P.John Paul, Br.G.Sudheer Kumar, Br.Zephaniah Peter, Br. Ben Ebenezer, Br. Gabriel, Br. Sandeep.
3. Helping Hands who could talk to delegates and get connected.
4. Singing team, Games and movie team.
5. Venue, good food, power supply, accommodation.

### Pray for

1. 30 new believers (boys and girls) to grow in the Lord.
2. Work on the feedback of 7 students who left the camp a day before.
3. 3 students to accept the Lord soon.
4. People who can work one on one on these 30 believers.
5. Follow up program.
6. The deficit of Rs.52,200.00/-.



**ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి**

**డిసెంబర్ నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు నవంబర్ 15వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు** editorvv2018@gmail.com **కు పంపించగలరు.**

ఫోకస్

# అచ్చంపేట



■ విద్యార్థులు: 6000 ■ కళాశాలలు: 15 ■ ఫ్యామిలీస్: 1 ■ సింగిల్ గ్రాడ్యుయేట్: 1 ■ ఇజియఫ్: 1 ■ కాలేజ్ సెంటర్: పిజీ

ప్రభువైన యేసుక్రీస్తు నామంలో మీ అందరికీ వందనాలు, ఫోకస్ ప్లేస్ అయిన అచ్చంపేట సమాచారం మీ ముందుకు తీసుకువస్తున్నందుకు సంతోషిస్తున్నాను.

3 సంవత్సరాల క్రిందట (2018-2019) బ్రదర్ విజయకుమార్ కుటుంబంగా అచ్చంపేటలో ఉన్నారు. వీరి కుటుంబం స్థానికంగా ఉన్న బ్రదర్ ఫెర్రీ రాయ్ కుటుంబంతో కలసి ఇజియఫ్‌ను జరిగించేవారు. దీనికి అమ్రాబాద్ మండలం నుండి సింగిల్ గ్రాడ్యుయేట్ బ్రదర్ శామ్యూల్ జాన్ హాజరయ్యేవారు. ప్రస్తుతం అచ్చంపేట కొరకు ప్రతి రోజు ఉదయం ప్రార్థనలు జరుగుచున్నవి. అలాగే జిల్లా కమిటీ నుండి ప్రేయర్ వాక్స్, ప్రతి శుక్రవారం జూమ్‌లో ప్రార్థనలు జరుగుచున్నవి. అక్టోబర్ 9-10వ తేదీలో జరిగిన ఇ-క్యాంప్‌కు జాన్ లివింగ్స్టన్, నైసీ, రూత్ ఇవాంజలిన్ హాజరై రక్షింపబడ్డారు. ప్రస్తుతం అక్కడ ఇజియఫ్ కూడా క్రమంగా జరగటం లేదు.

**ప్రార్థనాంశాలు**

1. రక్షణ పొందిన విద్యార్థుల కొరకు
2. తిరగి ఇజియఫ్ ప్రారంభించబడునట్లు
3. బ్రదర్ ఫెర్రీ రాయ్ కుటుంబం భారం కలిగి పని చేయునట్లు
4. సౌవార్తీకరణ ప్రయత్నాలు ప్రణాళిక చేయబడునట్లు
5. దేవుడు ఈ ప్రాంతంలో పరిచర్యకు ద్వారాలు తెరచునట్లు.

**కె.వెంకటస్వామి,** డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్, మహబూబ్‌నగర్

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

# CMTC - 2021

Report

UESI-TS CMTC was held from 10th Oct to 17th Oct, 2021 at the new beautiful meeting hall of UESI study center, Jinnaram. Total 58 delegates attended the camp. Of those were 37 boys, 14 girls, three graduate families and four single graduates. God spoke in each session and challenged the delegates to be committed servant leaders for God in this nation. God used Bro. Stanley Jones, Bro. Ravi, Staff, Bro. Rajesh Dasari, SS, Bro. Apparao, Staff, Bro. Mohan, Staff, Sis.Suzana Apparao, Staff, Bro. Manoj, Bro. Srinivas, Staff, Bro. Anil Dasari and Bro. Satya Swaroop Roy powerfully. Every delegate was equipped and enjoyed the presence of God in CMTC in our study centre. In activities like games, two/two, groups and teams also delegates enjoyed God's presence.



Bro. Apparao Staff, Director for the camp, organised the whole camp very well. Coordinators Bro. Rajesh and Bro. Mani Kumar, DFD members worked hard in the camp. Bro. Murali, DFD member was the register.

I hope that the Lord God will use all the delegates of CMTC in their respective places for His glory and the edification of constituency. It is our prayer that the delegates implement their decisions made in the presence of God in CMTC for the growth of Telangana ministry.

- **M. Satya Swaroop Roy**, DFD Secretary, UESI-TS



# పరిచర్యను సొంతం చేసుకొందామా?

– యం.పరశురాముడు

నెహెమ్యా విశ్వాసం చాలా లోతైనదిగానూ, బలమైనదిగానూ మనం చూస్తాం. పాడైపోయిన యెరూషలేం ప్రాకారాన్ని గురించి చాలా దు:ఖిస్తున్నాడు. నెహెమ్యా ప్రాకారాన్ని కట్టే పనిని సొంతం చేసుకున్నాడు. అక్కడ ఉన్న ప్రజలు వారు చేసిన పాపాల నిమిత్తం వారి పక్షాన నెహెమ్యా క్షమాపణ అడుగుతున్నాడు. ప్రాకారపు పనులు ప్రారంభమవుతున్న దినాలలో అనేకమైన నిందలను, అవమానాలను, శ్రమలను అనుభవించినప్పటికీ నెహెమ్యా పని పూర్తి చేయటానికి, అక్కడున్న ప్రజలను రక్షించడానికి ఎంతో ప్రయాసపడ్డాడు. యెరూషలేం ప్రాకారాన్ని కట్టడానికి కొంత సమయం పట్టినా, ప్రజలు మాత్రం సరైన విధంగా ఆరాధించడానికి మొదలు పెట్టారు. నెహెమ్యా పని, పరిచర్య అంతటిలో యెహోవా దేవుడు ఎంతగా సహాయం చేశాడో చూడండి. నెహెమ్యా అనేకమైన వ్యతిరేకతలను ఎదుర్కొన్నా చెడు ప్రభావాలకు లొంగిపోలేదు. ఎన్నో నిద్ర లేని రాత్రులు గడిపాడు, చెమటోడ్చి పనిచేశాడు. నెహెమ్యా ప్రాకారం మాత్రమే కడుతున్నాడని అనేకమంది అనుకున్నారు.

నెహెమ్యా వలె మనం కూడా పరిచర్య సొంతం చేసుకోవాలంటే మనలో ఉండవలసిన ముఖ్యమైన విషయాలు

1. దేవునితో సంబంధం
2. బ్యాలెన్స్‌డ్ లైఫ్
3. త్యాగంతో కూడిన జీవితం
4. చొరవ

**1.దేవునితో సంబంధం**

దేవునితో మంచి సంబంధాన్ని కలిగి ఉండటానికి దైవ వాక్య ధ్యానం అత్యవసరమైనది. వాక్యాన్ని ఎక్కువగా ధ్యానించడం వల్ల అనేకమైన విషయాలు దేవుడు మనతో మాట్లాడతాడు. తద్వారా దేవుని హృదయాన్ని ఎరిగి ఆయన కోరిన విధంగా పరిచర్యలో పాల్గొంటాం.

- నేను మా సీనియర్ అన్నను గమనిస్తుండేవాడిని. అన్న దేవుని వాక్యాన్ని ఎక్కువగా చదువుతుండేవాడు. దాని ఫలితం – అన్నలో ప్రతిఫలించే దేవుని ప్రేమ, నశించే విద్యార్థులపట్ల భారం, వారిని దేవుని దగ్గరకు నడిపించాలనే తపన.
- దేవుని వాక్యాన్ని ఎక్కువగా చదవడం ద్వారా నేను కూడ దేవునితో మంచి సంబంధాన్ని కలిగి ఉండటంవలన పరిచర్యలో అనేక సమస్యలు వచ్చినా, దేవుని సహాయంతో వాటిని ఎదుర్కొని పరిచర్యను సొంతం చేసుకున్నాను.

**2. బ్యాలెన్స్‌డ్ లైఫ్**

ఇయు విద్యార్థులంగా ఉన్న మనలో బ్యాలెన్స్‌డ్ లైఫ్ అనేది అతి ముఖ్యమైనది. చదువు, పనులు, కుటుంబం, పరిచర్యలను బ్యాలెన్స్ చేసుకోవటం నేర్చుకోవాలి. క్రమశిక్షణతో జీవించటం ద్వారా మాత్రమే అది సాధ్యమవుతుంది.

- డిగ్రీ మొదటి సంవత్సరంలో ఉన్నప్పుడు జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవటం తెలియకపోవటం వలన నేను ఆత్మీయ జీవితంలో చాలా కోల్పోయాను. తెలుసుకున్న తరువాత నా జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవటం వలన పరిచర్యలో ఎక్కువగా పాల్గొనడానికి వీలయింది.
- కొన్ని సార్లు క్యాంప్స్ ఉన్నప్పుడు, కుటుంబంలో కొన్ని సమస్యలు వచ్చాయి. ఇంటికి రావాలి అనేవారు. కాని నేను పరిచర్యకు మొదటి ప్రాధాన్యతనివ్వటం వలన పరిచర్యను సొంతం చేసుకోగలిగాను.

**3. త్యాగంతో కూడిన జీవితం**

ఒక విశ్వాసి జీవితంలో కొంత భాగాన్ని దేవుని పరిచర్య

కొరకు వాడాలి. అవి డబ్బులు, సమయం లేదా వస్తువులు ఇంకా దేవుడిచ్చిన తలాంతులు ఏవైనా కావచ్చు. అలా చేయడం వలన మనలో మార్పు వస్తుంది. పరిచర్యపట్ల భారం పెరుగుతుంది. బాధ్యతతో కాకుండ ఆసక్తితో ప్రభు పనిలో పాలు పంచుకుంటాం.

- నా తోటి విద్యార్థులను క్యాంప్స్‌కు లేదా బైబిల్ స్టడీస్‌కు తీసువెళ్ళేటప్పుడు వారి దగ్గర డబ్బులు లేనప్పుడు నేను వారి కోసం కొంత డబ్బును ఖర్చు చేసి వారిని తీసుకు వెళ్ళేవాడిని. అలా చేయటంలో నాకెంతో సంతోషం ఉండేది.
- మా సీనియర్ విశ్వాస విద్యార్థులకు తినడానికి అన్నం లేని సందర్భాలలో ఒక అన్న తన దగ్గర ఉన్న కొత్త దుస్తులు అమ్మి వచ్చిన డబ్బును వారికొరకు ఖర్చు చేశాడు. ఆ విధంగా చేసి దేవుని ప్రేమను ప్రత్యక్షంగా చూపించాడు.

**4. చొరవ**

దేవుడు మనకు అప్పగించిన పరిచర్యను అభివృద్ధి (ఫలభరితం) చేయాలంటే చొరవ చాలా ప్రాముఖ్యం. ఎవరైతే పరిచర్యను సొంతం చేసుకుంటారో వారు మాత్రమే చొరవ తీసుకుని పని చేయగలరు. లేకుంటే ఎవరో చేస్తారులే అని ఉదాసీనంగా ఉంటారు. ప్రస్తుతం ఎక్కువమంది ఆ విధంగా ఉండటం వలన ఫలభరితమైన పరిచర్యను చేయలేకున్నాం. సహవాసంలోని ప్రతి ఒక్కరు చొరవ తీసుకొని పనిచేస్తే సత్ఫలితాలు సాధించగలం.

- మన ఇయులో క్రమంగా బైబిల్ స్టడీస్‌కు లేదా ఈసిలకు విద్యార్థులను తీసుకుపోవాలి. అయితే అక్కడ చాలా మంది సీనియర్ విద్యార్థులు ఉన్నారు. వారు విద్యార్థులను తీసుకువస్తారు లేదా ఇంకొకరు తీసుకువస్తారని అనుకుంటాం. అక్కడ మనం వెనుకబడిపోతున్నాం. ఎవరైతే పరిచర్యను సొంతం చేసుకున్నారో వారు మాత్రమే పట్టించుకుంటున్నారు, చొరవ తీసుకుని పరిచర్య చేస్తున్నారు.
- దేవుడు నాకిచ్చిన భారాన్నిబట్టి నేను కొంత పని చేయగలిగాను. సెలవులు రాగానే విద్యార్థులు సొంత ఊర్లకు వెళ్ళాలనుకుంటారు. వారిని క్యాంపులకు తీసుకు వెళ్ళటం కష్టమైన పనే, కాని నేను చొరవ తీసుకొని విద్యార్థులను ఒప్పించి క్యాంపులకు తీసుకొని పోయాను.
- మా హాస్టల్‌లో ఇయు విద్యార్థులు అనారోగ్యంగా ఉండి బాధగా ఉన్నప్పుడు, నేను నా దగ్గర ఉన్న దానిలో నుండి కొంత వారికోసం ఖర్చు చేశాను. దీని ద్వారా వారి పట్ల నాకున్న శ్రద్ధనుబట్టి వారు పరిచర్యలో ఎక్కువగా ఇన్వాల్వ్ అయ్యారు.

**పరిచర్యను సొంతం చేసుకోలేకపోవడానికి కారణాలు**

1. చాలమంది విద్యార్థులకు దేవునితో సరియైన సంబంధం లేకపోవడం.

ఎ) అర్థవంతమైన క్వయిట్ టైం, పిబియస్ ప్రాముఖ్యత, వ్యక్తిగత ప్రార్థన మెరుగుపరచుకొనే విధంగా ఆయా సమావేశాలలో ప్రత్యేకమైన అంశాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలి.

బి) ఇయు కమిటీ మెంబర్స్ పిబియస్‌ను క్రమంగా చేసుకోవాలి. వాళ్ళు చేస్తూ ఇతరులను కూడా చేసుకొనే విధంగా వారిని ప్రోత్సాహించాలి.

సి) వారంలో జరిగే బైబిల్ స్టడీస్‌కు క్రమంగా హాజరలి.

2. కొంతమంది విద్యార్థులు అడిక్షన్స్, ఇంకా ఇతర సమస్యలను ఎదుర్కొంటున్నారు

ఎ) యంపిసిలు కలిగిన విద్యార్థులు వాళ్ళ మెంటార్స్‌తోనూ, యంపిసిలు కలిగిన గ్రాడ్యుయేట్స్‌తోనూ ఎక్కువగా సంబంధాన్ని కలిగి ఉండాలి. అలా చేయడం ద్వారా విద్యార్థులు ఓపెన్‌గా వారి సమస్యలను పంచుకుంటారు.

బి) విద్యార్థులు, గ్రాడ్యుయేట్ల మధ్య సంబంధాన్ని మెరుగు పర్చడం

మనం కూడా దేవుడు మనకిచ్చినటువంటి పరిచర్యలో అనేకమైన సమ్యసలు, అవమానాలు, శ్రమలు, దు:ఖం ఎదుర్కొంటూ పరిచర్యను సొంతం చేసుకుందాం. దేవునిపైన ఆధారపడదాం. ఒకసారి మన పరిచర్యను జ్ఞాపకం చేసుకుందాం. మన చుట్టూ అనేకమంది విద్యార్థులు నశిస్తున్నారు. వారి కోసం భారంతో ప్రార్థన చేద్దాం, ప్రయాసపడదాం. పరిచర్యను సొంతం చేసుకుందాం. •

**యం.పరశురాముడు,** ఎం.ఏ ఎకనామిక్స్, మొదటి సంవత్సరం, పాలమూరు యూనివర్శిటీ, మహబూబ్‌నగర్

\+ + + + + + + +

## KARIMNAGAR DISTRICT ONLINE EVANGELISTIC CAMPS Report

| | |
|---|---|
| Camps conducted | : 03 |
| First Timers | : 68 |
| Senior Students | : 15 |
| Accepted | : 40 |
| Recommitted | : 10 |
| Graduates | : 15 |

**Prasing points**

1. Praise God for His help in conducting division wise 3 ECs.
2. Praise God for the follow up done with nearly 30 students.

**Prayer points**

1. Pray for the attended students to add in local bible studies
2. Pray for the division wise ministry growth and to do follow up for all the accepted students.

**- D.RAMU**, DC Karimnagar



# Dealing with DEPRESSION

- Dr.Vennela

"I am *stuck* in life and things will never change. I have no hope for my future." Can you identify yourself with these lines?

Are helplessness and hopelessness overpowering your every moment? Have you lost interest in things that used to give you happiness? Are you crying for no particular reason? Are you unable to get a good night's sleep? Do you think that things will never get better? Do you feel that you are locked in a situation and there is no way out? Do you feel that living is more terrible than dying? Are you secretly wishing that you would die or that your days on earth would end soon? Are you experiencing feelings of being abandoned, hopelessness and helplessness?

We see even saints in the Bible at times feeling despondent. A troubled Moses once said - "I cannot carry all these people by myself; the burden is too heavy for me. If this is how you are going to treat me, please go ahead and kill me—if I have found favor in your eyes—and do not let me face my own ruin." (Num 11:14,15). Travelling all alone in wilderness, Elijah sat under a broom bush and prayed, "I have had enough, Lord. Take my life; I am no better than my ancestors." (1 Kings 19:4). A disgusted Job exclaimed, "Why then did you bring me out of the womb? I wish I had died before any eye saw me. If only I had never come into being, or had been carried straight from the womb to the grave!" (Job 10:18,19).

There can be times when circumstances are too hard pressing to have any motivation to move on in life. In this fallen and broken world some times it can be overwhelming. But if these feelings are fleeting (temporary), i.e., if they do not persist for 2 weeks or more then it is not "Depression".

**Depression** is different from the

fluctuations in mood that people experience as a part of normal life. **Sadness** is a temporary state of mind triggered by difficult, hurtful, challenging or disappointing events, experiences or situations.

## Symptoms of Depression

According to Diagnostic and Statistical Manual of Mental Disorders, 5th Edition: DSM-5, at least 5 of the following symptoms have to have been present during the same 2-week period (and at least 1 of the symptoms must be diminished interest/ pleasure or depressed mood):

1. Depressed mood/low mood.
2. Diminished interest or loss of pleasure in almost all activities (anhedonia).
3. Significant weight change or appetite disturbance: eating too less or too much.
4. Sleep disturbance/ sleeping less or sleeping too much (insomnia or hypersomnia).
5. Psychomotor agitation or retardation/ Slowed movements or speech.
6. Fatigue or loss of energy.
7. Feelings of worthlessness.
8. Diminished ability to think or concen-trate; indecisiveness.
9. Recurrent thoughts of death, recurrent suicidal ideation without a specific plan, or a suicide attempt or specific plan for committing suicide.

The symptoms cause significant distress or impairment in social, occupational or other important areas of functioning. Symptoms can vary from mild to severe.

Thoughts during depression can be extremely negative and self-defeating, stopping you from taking a single positive step to improve your life. And the worst part is you may know you are suffering from depression, yet unable to help yourself or seek help. The bravest thing you could do when in such an episode is to seek and reach out for help. A major depressive disorder needs medical attention and a lot of social support. At times parents, family and friends might not be able to recognize the seriousness of the condition. The WHO reports 2% to 15% of patients with Depression die by suicide.

## Causes for Depression

Major depressive disorder is believed to be multifactorial, including biological, genetic, environmental, and psychosocial factors. Major Depressive Disorder was considered to be mainly due to imbalance of neurotransmitters, especially serotonin, norepinephrine and dopamine. The brains of people with depression may be physically and structurally different from the brains of people who are not depressed.



People with family history of depression are more vulnerable to depression. Yes, like any other medical disorders such as diabetes, hypertension, asthma etc. depression also has heritable component. Some studies have indicated that someone with a first-degree relative diagnosed with depression (a parent, sibling, or child) could be three times more likely to be diagnosed with depression in their life time compared to the general population. One study has found that when one identical twin (share all their genes) is depressed, the other twin will also have depression 76% of the time. With fraternal pairs (share half of their genes), the twin of a depressed person experiences depression only 19% of the time. As far as researchers know, it's the interplay of genes and other factors (such as environment and trauma) that determine whether someone develops depression.

Conditions like pregnancy, thyroid disorders, and menopause can affect hormone levels. Low or high levels of hormones may trigger symptoms of depression, particularly in someone who is genetically susceptible. Traumatic or stressful events, such as physical or sexual abuse, the death or loss of a loved one, a difficult relationship, chronic pain or serious medical conditions causing disability, financial problems can be triggers. People with poor coping skills and poor social support are likely to be more prone. Some medications like anti-hypertensive medication (a few of them), steroids, drugs that effect hormones etc. can cause depression.

## Treatment for Depression

The treatment for depression consists of psychotherapy/talk therapy or medication or both depending on the severity. In the September edition, we dealt in detail as how to unwind and de-stress so that we can prevent detrimental effects of chronic stress on our bodies and minds. The same preventive methods like regular exercise, getting good sleep, eating healthy, engaging in hobbies, breathing exercises, listening to slow instrumental music, getting enough sunlight, having good social support etc. holds good for preventing depression. In one study, it was found that people who are engaged in religious activities and those who are hopeful are less prone to depression. Having good social support is protective. Being connected well with your well wishers can be very helpful. Call friends and family who can offer emotional support.

However, if at all a friend or family member is suffering from depression, you might be overwhelmed and do not know how to respond. Here are some tips to follow.

Put yourself in your friend's shoes in a non-judgmental way. Think about how you would feel if you were coping with symptoms of depression and how you would want friends to react. Keep in mind that your friend may want to talk about what they feel, but they might not want advice. So, you would rather listen to them than say something. Maintain eye contact when listening. To listen and yet refrain from quick advices can be very tough. Validate her or his feelings. Show empathy and interest with your body language. Remember anxiety weighs down the heart, but a kind word cheers it up (Pro12:25).

You are advised to avoid saying the following: "This is all in your head"; "Everyone goes through tough times"; "Try to look on the bright side"; "Why do you want to die when you have so much to live for?"; "I can't do anything about your situation"; "Just snap out of it"; "You should be feeling better by now"

If you have to say something, then you might say the following:

"That sounds hard"; "You're not alone. I'm here for you during this tough time"; "It may be hard to believe right now, but the way you're feeling will change"; "Please tell me what I can do now to help you"; "You're important to me. Your life is important to me".

## Conclusion

Recognize that supporting your depressed friend does not mean fixing their problems. Just being there for them, checking on them and offering emotional support and practical help can be very helpful. Your friend may not be aware that he or she is dealing with depression or may be unsure how to reach out for support. The depressed person may believe that the situation is hopeless and treatment pointless. But stick with them and maintain communication.

If you believe your loved one is at an immediate risk for suicide, do NOT leave them alone. Do not wait, talk to them about your concerns. Many people feel uncomfortable bringing up the topic but it is one of the best things you can do for someone who is thinking about suicide. Talking openly about suicidal thoughts and feelings can save a person's life, so speak up if you're concerned and seek professional help immediately!

Depression saps energy and motivation, so even the act of making an appointment or finding a doctor can seem daunting to your loved one. Encouraging them and supporting them to make that first appointment with a therapist or a psychiatrist can be so helpful if they're struggling.

Please note that there is no quick fix for depression. Though the recovery process takes time, it is curable. There is light at the end of the tunnel. However, patience is the key.

May our Wonderful Counsellor, Prince of Peace and God of Hope help you deal with your struggling loved ones in a wise and loving way. •

**Dr.Vennela,** Psychiatrist, Hyderabad.

# మారియా జేన్ టేలర్

## (1837–1870)

**- రూత్ వినయ్**



1858, జనవరి 20. చైనాలోని నింగ్‌పో నగరంలోని ఇంగ్లాండ్ మిషనరీ స్థావరంలోని చాపెల్ నందు వివాహ కార్యక్రమం... వరుడు చైనా సంప్రదాయ దుస్తులు ధరించి ఒక సామాన్య చైనా పౌరుని వలె కనిపిస్తున్న హడ్సన్ టేలర్.... తన సోదరి బ్యురెల్లా రూపొందించిన తెల్లని గౌనులో ఎంతో అందంగా ఉన్న వధువు 21 ఏళ్ళ మారియా... ఆ వివాహం దేవుని ఏర్పాటుగా అక్కడ ఉన్న పలువురు మిషనరీలు భావిస్తుండగా, చైనాలోని తన సంరక్షకురాలు మరియు తన తల్లి స్నేహితురాలైన మేరీ ఆన్ ఆల్డర్సీ మాత్రం ఎంతో గంభీరంగా వుంది. ఆమెకు ఈ వివాహం సుతారమూ ఇష్టం లేదు. ఉన్నత విద్యను అభ్యసించి ఒక బోధకురాలిగా తన పాఠశాలలో పని చేస్తూ ఎన్నో ప్రత్యేక తలాంతులు గల మారియాకు, ఏ సంఘం యొక్క ఆసరా లేకుండా, నామ మాత్రపు వైద్యానికి సంబంధించిన మెళుకువలు తెలిసిన, ఎంతో సామాన్య యువకుడు హడ్సన్ సరైన జోడి కాడనేది ఆమె అభిప్రాయం.

మారియా లండన్ మిషనరీ సొసైటీకి చెందిన వార్తై, మలేషియాలోని మలాకాలో మరియు చైనాలోని పెనాంగ్‌లో పరిచర్యను ప్రారంభించిన రెవ్. శామ్యూల్ డయ్యర్, మారియా డయ్యర్ దంపతుల చిన్న కుమార్తె. ఆమెకి పది సంవత్సరాల వయస్సు రాక ముందే తల్లిదండ్రులిరువురు మరణించారు. మలాకాలో జన్మించిన మారియా తన 12వ ఏడు వరకు తన మాతృదేశమైన ఇంగ్లండును చూడనేలేదు. మారియా తన అక్క మరియు తమ్ముడు, తమ తల్లి యొక్క సహోదరుని గృహంలో ఇంగ్లాండ్ నందు పెంచబడ్డారు. వారంతా తరువాతి కాలంలో మిషనరీలుగా చైనా దేశానికి వెళ్ళారు.

1853లో 16 ఏళ్ళ వయస్సులో మారియా తన సహోదరి బ్యురెల్లాతో కలిసి చైనాకు పయనమయ్యింది. వారు అక్కడ ఒక బాలికల పాఠశాలను నడుపుతున్న చైనా దేశానికి వచ్చిన మొదటి మిషనరీ స్త్రీ మేరీ ఆన్ ఆల్డర్సీ (తన తల్లి స్నేహితురాలు) వద్ద వుంటూ అదే పాఠశాలలో పనిచేయసాగారు. అక్కడనే మారియాకు హడ్సన్‌తో పరిచయం ఏర్పడింది. హడ్సన్ తాను వచ్చిన మిషనరీ సొసైటీకి రాజీనామా చేసి స్వతంత్రంగా పరిచర్యను ప్రారంభించాలని నిర్ణయించుకున్నాడు. అక్కడ ఉన్న కొద్ది మంది మిషనరీలు నగర జీవనంలో సౌకర్యంగా ఉంటూ కొందరు సంపన్నులను స్నేహితులుగా చేసుకొని విలాసంగా కాలం గడపడం హడ్సన్‌కు నచ్చలేదు. చైనా లోపలి భాగాలకు వెళ్ళి అక్కడ ఉన్న వేలాదిమందికి క్రీస్తు సువార్తను అందించాలని హడ్సన్ తన లక్ష్యంగా పెట్టుకున్నాడు. అంతే కాకుండా చైనాకు మిషనరీ పరిచర్య నిమిత్తం రావాలని ఎంతో మంది అవివాహిత స్త్రీలను ప్రోత్సహించాలని భావించాడు హడ్సన్. అంతకుముందు వరకు కేవలం వివాహితులైన స్త్రీలు మాత్రమే తమ భర్తలతో కలిసి మిషనరీలుగా పరిచర్యలో పాల్గొనేవారు.

స్థానిక భాషలో చక్కగా మాట్లడుతూ, ఎంతో సహనంతో పనులన్నీ చక్కబెట్టే మారియా తనకు మిషనరీ పరిచర్యలో సహకారిగా వుండగలదని హడ్సన్ తలంచి, ఆమెను వివాహం చేసుకొనుటకు సంరక్షకునిగా ఉన్న ఆమె మేనమామ యొక్క అంగీకారం పొందాడు. వివాహనంతరం వారిరువురూ నింగ్‌పో కేంద్రంగా తమ పరిచర్యను ప్రారంభించారు. వారు కలిసి ప్రతిదినం గ్రీకు నూతన నిభంధనను అధ్యయనం చేసేవారు. వారిని కలిసే ప్రతి చైనా దేశీయునికి సువార్తని అందించేవారు. హడ్సన్ చైనా దేశపు సాంప్రదాయ దుస్తులైన నిలువుటంగీ, నడుముకు దట్టీ ధరించేవాడు. వస్త్రధారణ విషయంలో హడ్సన్ మారియాను ఎన్నడూ వత్తిడి చేయలేదు. వారిరువురూ ఎంతో సంతోషంగా జీవిస్తూ ఒకరిపై ఒకరు ప్రేమానురాగాలు కలిగి ఉండేవారు. మారియా నింగ్‌పో భాషను చక్కగా మాట్లాడగలదు గనుక అక్కడ బాలికలకు ఒక ప్రాథమిక పాఠశాలను నెలకొల్పింది. నింగ్‌పోకు చెందిన టియాన్‌క్సి అనే బాలుడిని టేలర్ దంపతులు దత్తత తీసుకున్నారు. అంతేకాకుండా ఐదుగురు చైనా బాలురను తమ వద్దనే ఉంచుకొని పోషించేవారు.

మారియా, హడ్సన్ యొక్క సహధర్మచారిణిగా అతడు చేసే అన్ని రకాల పరిచర్యలను ముఖ్యంగా బీదల పోషణకు తన సహకారాన్ని అందించేది. ఆమె నింగ్‌పోలోని చైనా దేశపు స్త్రీలను గృహాలను సందర్శించేది. హడ్సన్ ప్రసంగించుట, వైద్య

పరిచర్య చేయుట మరియు నూతన విశ్వాసులను బలపరచుటలో ఎక్కువ సమయం గడిపేవాడు. వారి సంఘం చాలా త్వరగా వృద్ధి పొందింది. 1859లో వారికి ఒక బాలిక జన్మించింది. ఆమె పేరు గ్రేసీ డయ్యర్ టేలర్. ఆమె జన్మించిన తరువాత టేలర్ నింగ్‌పోలోని డాక్టర్ విలియం పార్కర్‌చే స్థాపించబడిన ఒక ఆసుపత్రి యొక్క భాధ్యతను తీసుకున్నాడు. అవిశ్రాంతంగా పనిచేయుట వలన వారి వివాహానంతరం 2 ఏండ్లకు హడ్సన్ టేలర్ ఎంతో అనారోగ్యానికి గురయ్యాడు. వారు ఇంగ్లండ్‌లోని తమ గృహానికి విశ్రాంతి నిమిత్తం వెళ్ళారు. ఇంగ్లాండ్‌లో వారికి తమ రెండవ కుమారుడైన హెర్బర్ట్ 1861లో జన్మించాడు. ఆ తరువాత ఫ్రెడ్రిక్, శామ్యూల్ జన్మించారు. ఇంగ్లాండ్‌లో ఉన్నపుడు హడ్సన్ 'నూతన నిబంధన'ను నింగ్‌పో భాషలోనికి అనువదించాడు. అంతేకాకుండా 'చైనా ఇట్స్ స్పిరిచ్యుల్ నీడ్స్ అండ్ క్లయిమ్స్' అనే పుస్తకాన్ని రచించాడు. ఈ పుస్తక ప్రభావంతో 19వ శతాబ్దంలోని అనేక క్రైస్తవ మిషన్స్ వారు పురికొల్పబడ్డారు. ఈ పుస్తక రచనలో మారియా హడ్సన్‌ను ఎంతో ప్రోత్సహించింది మరియు అతనికి అనువాదంలో సహాయపడింది. హడ్సన్ మెడిసన్ కోర్సులో చేరాడు. 5 సంవత్సరాలు ఇంగ్లాండ్‌లో ఉన్న తరువాత మారియా మరియు హడ్సన్ టేలర్‌లు తమ నలుగురు పిల్లలు మరియు క్రొత్త మిషనరీ బృందంతో తిరిగి చైనా దేశానికి పయనమయ్యారు. సముద్రయానంలో 2 టైఫూన్లను తట్టుకొని 4 నెలల తరువాత దక్షిణ చైనాలోని షాంఘై పట్టణానికి 1866 లో చేరారు. వారి బృందంలో 24 మంది వాలంటీర్లు ఉన్నారు. వారిలో 5మంది అవివాహిత పురుషులు మరియు 9 మంది స్త్రీలు వున్నారు.

చైనాకు వచ్చిన పెద్ద మిషనరీ బృందం, వారి వస్త్రధారణ షాంఘైలోని విదేశీయులకు చర్చనీయాంశమయ్యింది. వారు యుద్ధంలో దెబ్బతిన్న ప్రాంతాలైన హాంగ్‌జోలు ప్రాంతానికి చేరుకున్నారు. విదేశీయుల వస్త్రాలు, వారి ప్రవర్తన చైనీయులను సువార్తతో చేరడానికి ఆటంకపరిచేవి. కనుక వారు చైనా వస్త్రాలు ధరించడం ప్రారంభించారు. మారియాకు ఆమె తన భర్త చేయి పట్టుకొని వీధులలో తిరగడం కూడా వారిని ఆ ప్రజలకు ఎంత దూరం చేయగలవో అని తలంచి ఎంతో మెళుకువ కలిగి ప్రవర్తించేది. మారియా ఇంటి పనులే కాకుండా హడ్సన్‌కు సెక్రటరీ వలె పని చేసేది. వారి గృహం చైనా దేశానికి పరిచర్య నిమిత్తం వచ్చేవారితో ఎప్పుడూ నిండివుండేది. నూతన మిషనరీల కొరకు హడ్సన్ మరియు మారియా తరగతులు నిర్వహించేవారు. హడ్సన్ ఉదయం పూట, మరియా మధ్యాహ్నం వారికి చైనా భాషను బోధించేవారు. అనేక సందర్భాలలో అనారోగ్యంతో ఉన్నప్పటికీ ఆమె ఈ తరగతులలో పాల్గొనేది. మారియా ఆ యవ్వనులైన మిషనరీలకు చైనా భాషను బోధించడమే కాకుండా అక్కడి సంస్కృతి, పరిచర్యను అర్థం చేసుకోవడంలో ఎంతో సహాయపడేది. ఆమె సంగీతంలో చక్కని ప్రావీణ్యం కలిగియుండేది.

వారు యాంగ్జీ నదిని దాటి ఒక గృహానికి నడిపించబడ్డారు. అక్కడ ఒక ఆసుపత్రి, ప్రార్థనా మందిరం మరియు మిషనరీ పరిచర్యకు సంబంధించిన సాధారణ పనులను ఆరంభించారు. మారియా ఒక పారిశ్రామిక పాఠశాలను తెరిచి అక్కడి స్త్రీలకు కుట్టుపనిలో శిక్షణనిచ్చింది. హడ్సన్ పరిచర్యకు వెళ్ళిన సమయంలో మారియా అక్కడి పనులన్నీ చూసుకునేది. అక్కడి జీవన పరిస్థితులు ఎంతో పురాతనమైనవి. వారు పై అంతస్థులోని తమ పడకగదికి ఒక నిచ్చెన ద్వారా వెళ్ళవలిసి వచ్చేది. మారియా గర్భవతిగా వున్న సమయంలో ఒకమారు జారి క్రిందపడింది. కాని ఆమెకు ఎటువంటి ప్రమాదం కలుగలేదు. వారు అక్కడ జీవిస్తున్న సమయంలో వారి కుమార్తె గ్రేసీ వడదెబ్బకు తట్టుకోలేక మరణించింది. మారియా ఎంతో వేదన చెందింది. తన బాధను ఆమె కవితల రూపంలో వ్యక్తపరిచేది. ఆ దుఖఃంలో కూడా మారియా మరియు హడ్సన్‌లు తమను తాము దేవునికి సమర్పించుకొని అక్కడి సంఘ నిర్వహణ, మిషనరీ పరిచర్యకు పునరంకితమయ్యారు. 1868లో స్థానికులైన కొందరు వారిని బెదిరించి వారి గృహాన్ని ముట్టడించారు. ఆ సమయంలో మారియా ఎంతో ధైర్యంగా వారిని ప్రతిఘటించింది. అటువంటి సమయాలలో హడ్సన్ ఆత్మస్థైర్యం కోల్పోయినవానివలె ఉన్నపుడు మారియా క్రైస్తవ విశ్వాసం మరియు ప్రార్థనా ధైర్యంతో అతనిని బలపరిచింది. 'నాకు, ఆత్మహత్య చేసుకోవాలనే నా తలంపుకు మధ్య మారియా ప్రేమ నిలచింది' అని హడ్సన్ చెప్తుండేవాడు. చైనాలో విదేశీయులపై తిరుగుబాటు వారిని ఎంతో కృంగదీసేది.

1870లో హడ్సన్ మరియు మారియాలు సజీవంగా ఉన్న తమ ముగ్గురు బిడ్డలను ఇంగ్లాండుకు పంపారు. అదే సంవత్సరంలో వారికి మరియొక బిడ్డ నోయల్ జన్మించినప్పటికీ సరైన పోషణ లేక రెండు వారాలకే మరణించాడు. ఆ సంవత్సరంలోనే తన 33 వ ఏట మారియా కలరా వ్యాధి సోకడం వలన మరణించింది. ఆమెను జెంజియాంగ్‌లోని క్రైస్తవ సమాధుల తోటలో భూస్థాపితం చేశారు. 1905లో హడ్సన్ మరణానంతరం అతనిని కూడా అక్కడే భూస్థాపితం చేయడం జరిగింది. మారియా, హడ్సన్‌లకు కలిగిన 8మంది సంతానంలో 4గురు మాత్రమే సజీవంగా ఉన్నారు. వారంతా తమ యవ్వనకాలంలో పరిచర్యకు సమర్పించుకొని చైనా దేశానికి మిషనరీలుగా వెళ్ళారు. మారియా విశ్వాసం, ఆమె ప్రార్థనలు, ఆమె జీవన విధానం మరియు ఆమె ప్రేమ కలిగిన హృదయం 'చైనా ఇన్‌లాండ్ మిషన్' కు ఆమెను తల్లిగా చేశాయి.

ఆమె సమాధి పలకం మీద ఈ విధంగా వ్రాయబడింది

***చైనా ఇన్‌లాండ్ మిషన్ స్థాపకుడైన***
***హడ్సన్ టేలర్ యొక్క ప్రియమైన భార్య***
***పెనాంగ్‌కు చెందిన మిషనరీ***
***రెవ. శామ్యూల్ డయ్యర్ యొక్క చిన్న కుమార్తె***
***మలాకాలో జనవరి 16, 1837లో జననం***
***చైనాకు 1852లో వచ్చింది***
***జూలై 23, 1870లో చైనాలో ప్రభువునందు నిద్రించింది***
***విశ్వాసురాలైన మరియు ఆత్మీయమైన ప్రేమ కలిగిన తల్లి***
***నమ్మకమైన మరియు నిజమైన స్నేహితురాలు***

***ఆమెకు బ్రతుకుట క్రీస్తే, చావు లాభము***
***ఆమెను ఎరిగినవారి, ప్రేమించిన వారి హృదయాలలో***
***ఆమె జ్ఞాపకాలు భద్రపరచబడినవి.***
***"తండ్రీ, మీరు నాకు దయచేసిన బిడ్డలు నేను ఎక్కడ వుంటే అక్కడనే నాతో కూడా వుండనీయండి"***
***మరియు ఈ క్రింద పేర్కొనబడిన వారిని కూడా***
***జేన్ దయ్యర్ టేలర్***
***1865 ఇంగ్లాండ్‌లో జన్మించి మరణించింది***
***గ్రేసీ దయ్యర్ టేలర్***
***1859, జూలై 31న నింగ్‌పోలో జన్మించి***
***హాంగ్‌చూలో ఆగష్టు 3, 1867లో మరణించింది***
***శామ్యూల్ దయ్యర్ టేలర్***
***ఇంగ్లండులో 1864లో జన్మించి***
***చింకియాంగ్‌లో 1870లో మరణించాడు***
***నోయల్ దయ్యర్ టేలర్***
***చింకియాంగ్‌లో 1870లో జన్మించి మరణించాడు***
***"చిన్న బిడ్డలు నా దగ్గరకు వచ్చునట్లు వారిని ఆటంకపరచకుడి".***

( పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల ఆధారంగా సేకరించబడి, అనువదించబడింది)

**రూత్ వినయ్,** గ్రాడ్యుయేట్, కూకట్‌పల్లి

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## సాక్ష్యం



**నా** పేరు అంజలి. మాది గుండే కల్లూరు గ్రామం, బిన్కుందా మండలం, కామారెడ్డి జిల్లా. మాది మారు మూల గ్రామం. మేము ముగ్గురం అక్కచెల్లెలం, నేను మూడవ దానిని. నేను హైందవ కుటుంబంలో పుట్టాను. నేను మా తల్లిదండ్రులతో పాటు విగ్రాహారాధన చేసేదానిని. మా అక్క వాళ్ళకు చిన్న వయసులోనే వివాహాలు జరిగాయి. నాకు కూడా అలాగే చేస్తామన్నారు. కాని నాకు పదవ తరగతిలో వచ్చిన మార్కులను బట్టి, మా టీచర్స్ ప్రోత్సాహంతో పైచదువులకు పంపించారు. అలా నేను డిగ్రీ మెదటి సంవత్సరం జిజి కళాశాలలో చదువుతున్నప్పుడు, మా హాస్టల్‌లో జరిగే ఇయు ఫ్యామిలీ ప్రేయర్‌కు మా ఫ్రెండ్‌ను పిలిచారు. తను ఆవిధంగా ఈసికి వెళ్ళి వచ్చి, మా దగ్గర ఈసిలో చెప్పిన విషయాలను చర్చించేది. అప్పుడు ఆమెతో నేను వాదించేదానిని. అలా నేను కూడా కొద్ది రోజులు ఫ్యామిలీ ప్రేయర్‌కు వెళ్ళి, తర్వాత మినీ ఈసికు వెళ్ళాను. అక్కడ దేవుడు నాతో మాట్లాడాడు. దాంతో సత్యాన్ని తెలుసుకొని, నా పాపాలు ఒప్పుకొని నిజమైన దేవుని ప్రేమకు అకర్షితురాలనై ఆగష్టు 19, 2018న నేను రక్షించబడ్డాను. తరువాత ఈసి ఫాలోఅప్స్, బిబియస్, క్యాంప్స్‌కు హాజరై క్వయిట్ టైమ్ వంటివి నేర్చుకొని దేవునికి దగ్గరైనాను. ఇయులో ఉన్న కేరింగ్, ప్రేమ నన్నెంతగానో దేవునిలో బలపరిచాయి. నేను ఇంటికి వెళ్ళినప్పుడు నా ప్రవర్తరలో మార్పు (ప్రార్థించడం, పూజలకు దూరంగా ఉండడం)ను చూసి నా కుటుంబికులు అడిగారు. కేవలం ప్రార్థన చేసుకుంటున్నాను అని తప్పించుకునాన్నను. కాని తరువాత దినాలలో ప్రేయర్‌కు, క్వయిట్ టైమ్‌కు వీలుండేది కాదు. నేను రాత్రి వేళలో చేసుకునేదానిని. వీలున్నప్పుడల్ల దేవుడు నా జీవితంలో చేసిన కార్యాలను మా కుటుంబంలో చెబుతూ వచ్చాను. కోవిడ్ సమయంలో వివాహం చేస్తామని ఒత్తిడి చేసారు, కాని ఆ పరిస్థితుల నుండి దేవుడు నన్ను తప్పించారు.

మా అమ్మ అనారోగ్యంగా ఉన్నప్పుడు, మా కుటుంబంలో కొన్ని సమస్యలు వస్తే మా నాన్న, అక్క ప్రార్థన చేయమని అడిగేవారు.ఆవిధంగా నా ప్రార్థనకు దేవుడు జవాబివ్వడం, నా ప్రవర్తనలో మార్పును చూసి, నా కుటుంబికులు చర్చికి, ఇయుకు వెళ్ళడానికి నన్ను అభ్యంతరపరచలేదు కాని విగ్రహారాధన కూడా చేయాలంటారు. యేసు ప్రభువును మాత్రమే నమ్మడాన్ని తిరస్కరిస్తున్నారు.

నాకు నిజామాబాద్‌లో విద్యార్థుల మధ్య పనిచేయడానికి, ఇబియస్ ఇంచార్జ్‌గా ఉండడానికి దేవుడు కృప చూపించాడు. నా జీవితంలో దేవుడు చూపిన కృప, ఆయన చేసిన మేళ్ళను బట్టి ఆయనకు కృతజ్ఞత తెలియజేస్తున్నాను

**స్తుతించండి**

1. నాకిచ్చిన రక్షణను బట్టి, చదువులో దేవుడు చేసిన సహాయాన్ని బట్టి
2. నా ఆత్మీయ జీవితంలో దేవుడు చూపిన కృపను బట్టి
3. మా కుటుంబానికి దేవుడిచ్చిన మంచి ఆరోగ్యాన్ని బట్టి

**ప్రార్థనాంశాలు**


1. నా జీవితంలో దేవుని కోసమే నిలబడడానికి
2. మా కుటుంబికుల రక్షణ కొరకు
3. నా భవిష్యత్తు, చదువు (ఎంమ్మెస్సీ) కొరకు

**అంజలి,** కల్లూరు

కథానిక

# ఓపికతో పరుగెత్తు

– వి. శ్యామలా కృపారావు



కష్టపడి చదివి, దేవుని కృపతో గవర్నమెంట్ టీచర్ ఉద్యోగాన్ని సొంతం చేసుకున్నాడు నిఖిల్. ఉద్యోగం వచ్చిన సంతోషం కంటే ఏదో మారు మూల గ్రామంలో ప్లేస్‌మెంట్ ఇచ్చారన్న బాధనే ఎక్కువగా ఉంది. సిటిలోనైతే ఎన్నో కాలేజీలు, ఎందరో విద్యార్థులు దొరుకుతారు. ఆ మారు మూల ప్రాంతంలో ఎవరు దొరుకుతారు? ప్రతి రోజు ప్రయాణం చేసి వెళ్ళే బాధ కంటే వెళ్లే చోట పరిచర్య లేదు, తను పరిచర్యకు దూరం అవుతాననే విషయం ఎక్కువగా బాధ కలిగిస్తుంది.

గ్రాడ్యుయేట్ అన్నవాళ్ళు తనకు కంగ్రాట్స్ చెప్తుంటే, ఏమంత హ్యాపిగా లేదు నిఖిల్‌కు. ఇదే విషయం ప్రసాద్ అన్నతో పంచుకుంటే, తమ్ముడూ! అక్కడికి పంపిచడంలో దేవునికేదో ఉద్దేశ్యం ఉంది. ఆ ఉద్దేశ్యం ప్రకారమే నిన్ను నడిపిస్తాడని ధైర్యం చెప్పి భుజం తట్టాడు. అయినా ఏదో నిరాశ... నిరాసక్తి... నిస్పృహ... నిసత్తువ ఆవరించినట్లయ్యి, నిరీక్షణ కరువైనట్లు అనిపించింది నిఖిల్‌కు. క్వయిట్ టైంలో దేవుడు తనతో మాట్లాడిన విషయాలు గుర్తొచ్చాయి. "ఓపికతో పరిగెత్తూ" (హెబ్రీ 12:1-2), ఓపిక లేకపోతే ఎలా పరుగెత్తగలను? కష్టమైన పనేంటంటే, పరుగెత్తే ఓపిక లేకపోవడం అనుకున్నాడు.

దిగులు... విచారం... అలుముకున్నప్పుడు మెదలకుండా ఉండి, నీ పనులు సక్రమంగా... మాములుగా చేసుకుంటూ పోవడంలోనే గొప్ప శక్తి... గొప్ప నిరీక్షణ. హృదయంలో బాధ... భారం ఉన్నా పరిగెత్తుతూ... దైనందిన కార్యక్రమాలు చేసుకుంటూ పోవడంలోనే ఉంది నిజమైన క్రైస్తవ లక్షణం. చింతను సావకాశంగా విశ్రాంతిలో దాచిపెట్టడం కాదు... చురకుగా పూడ్చిపెట్టాలి. దేవుడు ఓపికగా తనతో మాట్లాడుతున్న అనుభవం... కొనసాగించే దైనందిన కార్యక్రమాలలో నేను నిన్ను ఉంచిన చోటే స్థిరంగా నిలబడి, ఓపికతో పరిగెత్తి పని చెయ్యి అన్నాడు. అంతవరకు అలుముకున్న నిరాశ... నిరాసక్తి... నిస్సత్తువ అన్నీ మేఘల్లాగా కదిలిపోతున్న అనుభూతికల్గింది.

ఎప్పుడో ఉదయాన 6:30 గం॥లకు బస్సు ఎక్కితే అక్కడక్కడా ఆగుతూ రైతులను, వారి కూరగాయల మూటలను ఎక్కించుకుంటూ... మట్టిరోడ్డు మీద దుమ్ము రేపుకుంటూ బస్సు గ్రామాన్ని చేరేసరికి సరిగ్గా తొమ్మిదైంది.

ఆ ఉర్లో దిగగానే... చెట్ల నుండి వచ్చే చల్లటి గాలి, పశువులను తోలుకుంటూ వెళ్తున్న వాటి కాపరులు... దూరంగా పక్షుల కిలకిల రావాలు... అన్నీ ఎంతో అద్భుతంగా... ఆహ్లాదంగా అన్పించి చుట్టూ చూస్తుండి పోయాడు నిఖిల్ నిశ్శబ్దంగా... యాడికి ఎల్లాలి? అని ఒక పెద్దాయన అడిగేంతవరకూ.

తనపేరెంటో, తను ఏ పనిమీద ఈ ఉరికి వచ్చాడో అన్ని వివరించాడు నిఖిల్ ఆ పెద్దాయనకు. "రా? రా? పంతులూ?

మీ కోసమే ఎదురు జూస్తుండాము. మా పోరళ్ళుకు సదువు జెప్పండ్రి. నేను ఈ ఊరికి సర్పంచునయ్యా? నీకేవసర మొచ్చినా మేముండాం. మన ఊరి పటేలు కూడా మస్తు సాయం జేస్తడు నీకు. సూడు బడికి సార్లు రాక, మా పోరళ్ళు పసులతానికి పోతుండ్రు" అన్నాడు పశువుల వెంట పోతున్న పిల్లల్ని చూపిస్తూ.

ఇద్దరూ నడుస్తూ స్కూల్ దగ్గరికి వెళ్ళారు. స్కూల్ మరీ పెద్దది కాకపోయినా రెండు గదులు ఒక వసారాతో 'సర్వశిక్ష అభియాన్' అనే బోర్డ్‌తో గోడకున్న సిమెంట్ పెచ్చులు ఊడిపోయి ఉంది. "బడి ముంగట గేదెలు కట్టేసి ఉన్నాయేంటీ? స్కూల్ నడవట్లేదాండీ?" అన్నాడు నిఖిల్ సర్పంచుతో ఆశ్చర్యంగా. "ఏం జెప్పమంటావ్ పంతులూ! ఏ ఏడాదికాఏడాది సార్లు వస్తుండ్రు. వచ్చిన సార్లు పట్నం నుండి ప్రయాసబడి వచ్చినట్టేవచ్చి బదిలీలు చేసుకొని ఎల్లిండ్రు. ఈసారి నువ్వయిన ఉండి మా పోరళ్ళకు సదువు చెప్పు పంతులు" అన్నాడు దీనంగా సర్పంచి. అలా మాట్లాడుకుంటూ ఊరినంతా పరిచయం జేశాడు ఆయన. ఒక చోట చుట్టూ కాంపౌండుతో ఒక చర్చి కనపడడంతో నిఖిల్ కళ్ళు మెరిసినాయి. కాళ్ళు ఆగినాయి. ఇదొక 'చర్చి' పంతులు. కాంపౌడ్ లోపట, పాస్టరుగారి కుటుంబం ఉంటుంది అని పరిచయం జేశాడు. అదొక ఇండిపెండెంట్ చర్చి. పాస్టరు, పాస్టరమ్మ ఎంతో ప్రేమగా పలకరించారు.

కొద్ది రోజులు ప్రయాసపడి, ప్రయాణం చేసి వెళ్ళాడు నిఖిల్. ఎందుకింత ప్రయాసపడడం అక్కడే వారితో ఉంటే ఎలా ఉంటుంది? అనుకున్నాడు. ప్రార్థించాడు. అమ్మానానలు కూడా ఓకే అన్నారు. దేవుడు నిన్ను నడిపించిన విధంగా నడువని ప్రసాదన్న కూడా చెప్పాడు. ఇంకేముంది పట్నం నుండి పల్లెకు మకాం మార్చేశాడు. పటేల్ ఎంతో సంతోషించి తనకున్న ఇళ్ళల్లో ఒక గదిని ఏర్పాటు చేశాడు. నిఖిల్ పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి వారిని క్రమంగా స్కూలుకు వచ్చే ఏర్పాటు చేశాడు. ఆదివారం రోజున అక్కడే ఉన్న చర్చికి అటెండయ్యాడు. ఎన్నో సంవత్సరాలుగా తాను వెళ్ళిన చర్చి గుర్తొచ్చింది. దానితో పోల్చుకుంటే ఇక్కడేమి లేదు అన్పించింది. ఇక్కడ అటెండయ్యిన వాళ్ళలో చాలా మంది స్త్రీలే ఉన్నారు. పురుషులు కొంతమంది, వారిలో యూత్ కూడా ఉన్నారు. పాటలు పాడుతున్న వారిలో చాలామంది పుస్తకం చూడకుండానే కళ్ళు మూసుకొని చప్పట్లు కొడుతూ పాడుతున్నారు. యూత్ అయితే వెనకాల కూర్చొని తమకేమి అక్కడ సంబంధం లేనట్టు సెల్‌ఫోన్లు చూసుకొంటున్నారు. మనసు చివ్వుక్కుమంది నిఖిల్‌కు.

వాళ్ళంతా టెన్త్, ఇంటర్మీడియట్ చదువుతున్న వారిలాగానే ఉన్నారు. చర్చి అవగానే వారితో పరిచయం చేసుకున్నాడు. అలా వారితో పరిచయం స్నేహంగా మారింది. స్కూల్ నుండి రూంకు రాగానే వారు వచ్చేవారు. వారితో ఎన్నో విషయాలు మాట్లాడేవాడు. క్రికెట్... పాలిటిక్స్... స్టడీస్... గోల్స్... ట్రెండ్స్ ఇలా ఎన్నో విషయాలు. చర్చికి అటెండయ్యేవారే గాక ఇంకా వాళ్ళ ఫ్రెండ్స్ మహ్మద్, రాజు, శీను, యాదగిరి కూడా. అరే! పంతులు నిఖిల్ అన్న దగ్గరికి వెళ్దామంటూ సాయంత్రం అయ్యేసరికి పోలోమంటూ వచ్చేవారు. వీకెండ్స్‌లో వారికందరికి వంటచేసి పెట్టాడు నిఖిల్. వారికి క్రమంగా దేవుడి గురించి కొన్ని విషయాలు చెప్పేవాడు. ప్రతిరోజూ కాకపోయినా వీలున్నప్పుడల్లా ఇబియస్ తీసుకునేవాడు. సిటిలో జరుగుతున్న ఈసికి వారిని తీసుకురావడం, వారిలో నలుగురు అంగీకరించడం జరిగింది. మిగతా వారు బాహాటంగా అంగీకరించకపోయినా... యాక్సెప్ట్ చేశారనే విషయం అర్థమయ్యింది నిఖిల్‌కు.

ఇలా పల్లెలోని ప్రజలకు, యూత్‌కు, స్కూల్ పిల్లలకు, పాస్టర్ కుటుంబానికి నిఖిల్ సొంతవాడయ్యాడు. మొదట్లో ఇక్కడికి రావడానికి ఇష్టం లేకపోయినా... దేవుని ఉద్దేశ్యాలకు, ఆయన ఇష్టానికి తనను అప్పగించుకోవడం వల్ల దేవుడు తన ద్వారా జరిగిస్తున్న పనికి, ఆయనిచ్చిన భారానికి, సంతృప్తికి కృతజ్ఞతలు తెలిపాడు నిఖిల్. పరుగెత్తడానికి కావాల్సిన ఓపిక కూడా ఆయనే ఇచ్చాడన్న నిరీక్షణ కలిగింది తనకు. ●


**సి. హెచ్. శ్యామలా రాణి, టీచర్ మరియు ఎ.జి. జోన్‌లో గ్రాడ్యుయేట్**

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## UESI- TS FOCUS PLACES FOR 2021-23

- GANDIMYSAMMA
- CHEVELLA
- ASIFABAD
- SIRICILLA
- MADIRA
- BHUPALAPALLI
- GAJWEL
- ARMOOR
- ACHAMPETA
- BHONGIRI

## నవంబర్ '21 పజిల్ - 1 పేతురు (1- 5 అధ్యాయాలు)




**నిలువు**

1. దీనికి వారసులవుటకు మీరు పిలువబడితిరి గనుక కీడుకు ప్రతి కీడైనను దూషణకు ప్రతి దూషయైనను చేయక దీవించుడి

3. క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు సంతోషంతో పాటు ఏవిధంగా క్రీస్తు శ్రమలలో పాలివారై యున్నంతగా సంతోషించాలి?

4. విరోధియైన అపవాది దేనివలె మ్రింగువలెనని వెదకుచు తిరుగుచున్నాడు?

5.వీరిని పోలినవారై నిర్మలమైన వాక్యమను పాల వలన రక్షణ విషయంలో ఎదుగు నిమిత్తం ఆ పాలను ఆపేక్షించుడి.

8. ---------- మీ యజమానులకును పూర్ణ భయముతో లోబడియుండుడి

10. ఈ పత్రిక ఏర్పరచబడిన కొన్ని దేశములకు వ్రాశాడు పేతురు. అందులో ఒక దేశము.

12. ఏ ప్రవర్తనను చూసి, అవిధేయులైన భర్తలు, వాక్యములేకుండానే రాబట్టవచ్చును?

14. రక్షణ విషయంలో ఎదగాలి అంటే, వాక్యమను పాలను ఏవిధంగా స్వీకరించాలి? (క్రింద నుండి)

16. ఏ మాటలు చెప్పకుండా పెదవులను కాచుకొనవలెను?

17. ఆయన శ్రమపెట్టబడియు బెదిరింపక ----- తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను

**అడ్డం**

1. ఏ విషయంలో దేవుని బట్టి జీవించునట్టును మృతులకు కూడా సువార్త ప్రకటింపబడెను?

2. దుష్టత్వమును కప్పిపెట్టుటకు మన స్వాతంత్ర్యమును వినియెగపరచక ఏవిధంగా దేవునికి లోబడియుండాలి?

6. అమూల్యమైనది ఇది. దాని చేత మనం విమోచించబడతాము.

8. అగ్ని చేత పరీక్షించబడి, శుద్ధిపరచబడునది. ఇది అమ్యూలమైన విశ్వాసంతో పోల్చబడినది.

9. ------- సృష్టికర్తకు దేవుని చిత్త ప్రకారము బాధపడువారు సత్ ప్రవర్తన గలవారై అప్పగించుకొనవలెను.

11.దేవుని ఇష్టానుసారముగానే నడుచుకొనాలి. అందుకు దేనితో జోలి ఏమియు ఉండకూడదు.

13. నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును ----- అని వ్రాయబడియున్నది.

15. దేవుడ అహంకారులను ఎదిరించి, ఎవరికి కృప అనుగ్రహించును?

18. ఏ విధమైన మహాశ్రమను గూర్చి ఏదో వింత సంభవించునట్లు ఆశ్చర్యపడవద్దు.

19. ఇది లేకుండా క్రియలను బట్టి ప్రతి వానికి తీర్పు తీర్చువాడు తండ్రి. అది ఏది?

21. ప్రభువు కన్నులు నీతిమంలు మీదను, ఆయన చెవులు వారి -------- ను ఉన్నవి. (కుడి నుండి)

– వినోద నాగిరెడ్డి, ఫ్యాకల్టీ ఇన్ హిస్టరీ,
తారా ప్రభుత్వ కళాశాల (ఎ), సంగారెడ్డి

✦✦✦✦✦✦✦✦

## HYDERABAD CENTRAL DIVISION EVANGLISTIC CAMP FOR BOYS AND GIRLS

**Boys**

| | |
|---|---|
| Total Students | : 67 |
| First Timers | : 54 |
| Senior Students | : 13 |
| Accepted (out of 54) | : 41 |

**Girls**

| | |
|---|---|
| Total Students | : 38 |
| Central Division | : 23 |
| Other Division | : 05 |
| First timers | : 23 |
| Second timers | : 05 |
| Senior Students | : 10 |
| Accepted (out of 23) | : 19 |
| Recommitted | : 05 |
| Men Graduates | : 31 |
| Lady Graduates | : 15 |

- **Bro. T.Gnanaraj,** Camp coordinator

**Praising points**

1. Praise God for helping us to meet the needs of EC expenditure with a surplus.
2. Praise God for the new believing students.

**Prayer points**

1. Pray for the new believing students to grow in the Lord!
2. Pray for the EC's to be conducted zonal wise and DT to be conducted at divisional level.



# TREASURER'S REPORT

# కోశాధికారి కలం నుండి.....

41 అప్పుడు యేసు – “అప్పు ఇచ్చు ఒకనికి ఇద్దరు ఋణస్థులుండిరి. వారిలో ఒకడు ఐదువందల
దేనారములును మరియొకడు ఏబది దేనారములును అచ్చియుండిరి. 42 ఆ అప్పు తీర్చుటకు వారియొద్ద
ఏమియు లేకపోయెను గనుక అతడు వారిద్దరిని క్షమించెను. కాబట్టి వీరిలో ఎవడు అతని ఎక్కువగా
ప్రేమించునో చెప్పుమని అడిగెను... 47 ఆమె విస్తారముగా ప్రేమించెను గనుక ఆమెయొక్క విస్తార పాపములు
క్షమించబడెనని నీతో చెప్పుచున్నాను. ఎవనికి కొంచెముగా క్షమింపబడునో, వాడు కొంచెముగా ప్రేమించును”
(లూకా 7:41-47).

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు.

మన విస్తార పాపములకు క్రయధనం చెల్లించలేని స్థితిలో ఉన్న మనలను క్షమించి తన రాజ్య వారసులుగా చేసిన దేవుని మనం విస్తారంగా ప్రేమించబద్ధులమైయున్నాం. మనం ప్రభువును ప్రేమిస్తూ, ధారాళంగా ప్రభువు పనికి ఇద్దాం. మొదట ఆయన నీతిని ఆయన రాజ్యమును వెదకుతూ, మొదటి ప్రేమను కనపరచుదాం. తెలంగాణ రాష్ట్రమంతా క్యాంప్స్ ప్రారంభమయ్యాయి, దేవునికి స్తోత్రములు. డిసెంబర్ మాసంలో సువార్త వ్యాప్తి కోసం ప్రార్థన చేద్దాం. క్రీస్తు జన్మదిన శుభవార్తతో అనేక మంది విద్యార్థులను చేరగలుగులాగున ప్రార్థన చేద్దాం.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిగిన దానిని బట్టి
2. స్టడీ సెంటర్ త్రాగు నీటి ప్లాంట్ మెయింటినెన్స్ పనులు పూర్తి చేసుకోవడాన్ని బట్టి
3. స్టాఫ్ చిల్డ్రన్ ఎడ్యుకేషన్ అలవెన్సు చెల్లించగలిగిన దానిని బట్టి

**ప్రార్థించండి**

1. స్టడీ సెంటర్ ఇంటర్నల్ రోడ్స్ మరియు మిగిలిన పనులు పూర్తగులాగున
2. మహేశ్వరం ప్రాపర్టీ పనుల నిమిత్తం అవసరమైన రూ. 5 లక్షల కొరకు
3. ప్రస్తుతం ఉన్న లోటు రూ. 70,000/- తీర్చబడునట్లు
4. మన ప్రియమైన స్టాఫ్‌కు డిసెంబర్ మాసంలో ఇచ్చే క్రిస్మస్ గిఫ్ట్‌కు అవసరమైన రూ. 1,90,000/- కొరకు

**ప్రశ్న:** యుఇయస్ఐ-టియస్ కోశాధికారి రిపోర్ట్‌లో లోటు చూసినప్పుడు ఎలా స్పందించాలి?
**జవాబు:** ఇజియఫ్ లోకల్ అకౌంట్‌ను **‘జీరో’** చేసి రాష్ట్ర లోటు తీరునట్లు పంపగలరు. పెరిగిన రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా ఇజియఫ్ కాంట్రిబ్యూషన్ పెంచగలరు.

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 8.7 Lacs. | | | |
|---|---|---|---|
| Oct-21 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 6,05,496 | Field Staff Salaries | 4,31,821 |
| Staff Support | 65,000 | Office Staff Salaries | 1,23,207 |
| | | Children Education Allowance Phase - I | 34,500 |
| | | Subsidy | 20,000 |
| | | Repairs & Maintenance | 14,698 |
| | | UESI | 25,000 |
| | | NEGF | 3,000 |
| | | Bihar State Support | 16,000 |
| | | Tr. To previous deficit | 2,270 |
| **Total** | **6,70,496** | **Total** | **6,70,496** |
| | | | - |
| Current month surplus ( C ) | 2,270 | Current month deficit (A) | - |
| Current deficit (A+B-C) | 70,543 | Previous months deficit (B) | 72,813 |
| | | | |
| **Total** | **72,813** | **Total** | **72,813** |
| | | | - |
| **OTHER FUNDS** | | | |
| **INCOME** | **Rs.** | **EXPENDITURE** | **Rs.** |
| UESI (Support from EGF's) | 2,06,660 | UESI | 2,06,660 |

# Once More

Each time Sindhu wins a medal
I shout - One more
And when Chopra bagged the gold
I dreamt of getting One more

Each time I bite the dairy milk
The child in me yearns for One more
And when I relish the kababs
The foodie in me goes for One more

Each time I buy a kurta
I plan to buy One more
And when I get one free for the other
I say why not One more

Each time I score a 90
Does the achiever in me work for One more?
And when I top the class
Does the victor in me demand Once more?

Each time I give a note or two to the needy
Does my pocket whisper One more?
And when I bestow forgiveness on my neighbour
Does my soul allow Once more?

Each time I drop tears for my loved ones
Do my eyes permit One more?
And when I endure pain for those who hate me
Do I brave once more?

**- R. Grace Geethika, HCU Zone**

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.